# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 111 గురువారం, ఆగష్టు 14, 2025, పేజీలు - 8 వెల : 3/-







## సోనియా గాంధీ లక్ష్యంగా సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 13:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటర్ల జాబితా విషయంలో ఎన్నికల సంఘం వైఖరిని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పు పడుతున్నారు. అలాంటి వేళ కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీపై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. విదేశీయురాలు సోనియా గాంధీ.. భారత్ పౌరురాలిగా గుర్తింపు పొందకుండానే.. దేశంలోని ఓటర్ల జాబితాలో చోటు సంపాదించారని ఆరోపించారు. ఇటలీకి చెందిన ఆమె.. భారతీయ పౌరసత్వం లేకుండానే ఓటర్ల జాబితాలో పేరు చేర్చారని విమర్శించారు. 1980లోనే ఆమె ఓటరు జాబితాలో చోటు సంపాదించారని వివరించారు.ఇక బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవ్యా.. తన ఎక్స్ ఖాతా వేదికగా సోనియా గాంధీ ఓటర్ల జాబితాలో పేరు పొందిన పత్రాన్ని పోస్ట్ చేశారు. 1980లో సఫ్దర్‌జంగ్ రోడ్డులోని పోలింగ్ కేంద్రానికి చెందిన ఓటర్ల జాబితాలో సోనియా పేరు ఉందని ఆయన సోదాహరణగా వివరించారు. ఈ ఓటర్ల జాబితాలో ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, సోనియా గాంధీతోపాటు మేనకా గాంధీ పేర్లు ఉన్నాయన్నారు. అయితే ఈ ఓటర్ల జాబితాలో సోనియా గాంధీ పేరు చేర్చిన సమయంలో ఆమె ఇటలీ జాతీయురాలుగానే కొనసాగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా అమిత్ మాలవ్యా గుర్తు చేశారు.సోనియా గాంధీ అసలు పేరు ఎడ్విజ్ ఆంటోనియా అల్బినా మైనో అని ఆయన పేర్కొన్నారు. 1946లో ఆమె జన్మించారని చెప్పారు. 1968లో రాజీవ్‌గాంధీని ఆమె వివాహం చేసుకుని.. ఆ తర్వాత వారు ఇండియాకు వచ్చేశారని వివరించారు. అయితే 1950 రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1950 ప్రకారం.. భారతీయ పౌరసత్వం లేకుంటే.. ఓటర్ల జాబితాలో పేరు చేర్చేందుకు అర్హత లేదంటూ అమిత్ మాలవ్య ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు.ఇక 1980, జనవరిలో న్యూఢిల్లీ లోక్ సభ నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాను సవరించారని చెప్పారు. ఈ సందర్భంగా 145 పోలింగ్ కేంద్రంలో 138 సీరియల్ నెంబర్ సోనియా గాంధీకి కేటాయించారని చెప్పారు. అనంతరం ఈ వ్యవహారం బహిర్గతం కావడంతో.. ప్రజా నిరసన వెల్లువెత్తిందన్నారు. దీంతో ఈ జాబితా నుంచి సోనియా గాంధీ పేరును తొలగించారని చెప్పారు. ఆ తర్వాత అంటే.. అంటే 1983, జనవరిలో ఓటర్ల జాబితాలో సోనియా పేరు తిరిగి చేర్చారని గుర్తు చేశారు. అయితే 1983, ఏప్రిల్‌లో సోనియా గాంధీ భారతీయ పౌరసత్వాన్ని పొందారన్నారు.అంతేకాదు.. రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్న తర్వాత భారత పౌరసత్వాన్ని అంగీకరించడానికి ఆమెకు 15 ఏళ్లు ఎందుకు పట్టిందని తాము ప్రశ్నించడం లేదన్నారు. మరి భారతీయ పౌరసత్వం పొందకుండానే ప్రశ్నించారు.

### డిప్యూటీ సీఎం భట్టికి

## కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, ఆగస్ట్ 13:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్స రాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండి పడ్డారు.ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిసు ్తన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడుకేటీఆర్సవాల్ సిరారు.

### తెలంగాణ గవర్నర్ కోటా

## ఎమ్మెల్సీ ఎన్నికపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. గవర్నర్ కోటాలో కోదండ రామ్, అమీర్ అలీ ఖాన్ నియామకం జరగగా.. ఈ కేసులో తాజా తీర్పు వెలువరించింది దేశ అత్యున్నత న్యాయ స్థానం. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియా మకం లో 2024 ఆగస్టు 14నే సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో, తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట దక్కింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకు ండా కూడా స్టేటస్ కో విధిం చాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్ కోరగా.. గవర్నర్ నామినేట్ చేయడాన్ని తాము అడ్డుకోలే మని ధర్మాసనం స్పష్టం చేసింది.ఎమ్మెల్సీలను ఎప్పటికప్పుడు నియా మకాల చేపట్టడమన్నది ప్రభుత్వ విధి అని, అప్పటి తన తీర్పులో పేర్కొ ంది సుప్రీం. గత ప్రభుత్వం నియమించిన తమ ను కాదని కొత్త ప్రభుత్వం ఎమ్మెల్సీలను నియా మకం చేపట్టడంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని నిలుపు దల చేయాలని పిటీషన్ లో కోరారు. కొత్త ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధిం చాలని కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు ధర్మా సనం నిరాకరించింది. ప్రభుత్వం, గవర్నర్ ఎలాంటి చర్యలు తీసుకున్నా, సుప్రీం కోర్టు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటు ందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి విచారణ సెప్టెం బర్17కు వాయిదావేసిందిసుప్రీంకోర్టు.

### ఆ ఎంఓయూతో విద్యార్థులకు మేలే



**హైదరాబాద్ సిటీ:** జర్మనీలోని రొట్లింగన్ యూనివర్సిటీతో జేఎన్‌టీయూ కుదుర్చుకున్న ఎంఓయూ ప్రోగ్రామ్‌లన్నీ విద్యార్థులకు మేలు చేకూర్చేవేనని వీసీ కిషన్‌కుమార్ రెడ్డిస్పష్టం చేశారు. రొట్లింగన్ ఫేక్ యూనివర్సిటీ అని, అక్కడ నిర్వహించే కోర్సులు కూడా ఫేక్ అని జరుగు తున్న ప్రచారం నేపథ్యంలో ఆయన జేఎన్‌టీయూలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వివరణ ఇచ్చారు.

### జెడ్పీటీసీ ఎన్నికలపై వైఎస్ జగన్

## ఆగ్రహం



**పులివెందుల:** జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో కుట్రపూరితంగా బూత్‌లు మార్చారని వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. పోలింగ్ బూత్‌ల దగ్గర ఉన్న సీసీటీవీ ఫుటేజీలను బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'మొత్తం వెబ్‌కాస్టింగ్ బయటపెట్టాలి. పులివెందులలో జరిగింది ఎన్నికేనా?. ఇతర గ్రామాలకు వెళ్లి ప్రజలు ఓటు వేయాలా?. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకే పోలీసులను పెట్టారు.6 పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఒక్కో బూత్‌లో 500 మంది వరకు బయటివాళ్లు ఓటు వేశారు. బీటెక్ రవి పులివెందుల ఓటరు కాకపోయినా అక్కడే తిష్టవేశారు. బందిపోటు దొంగల తరహాలో ఎన్నిక జరిగింది' అని అన్నారు.

### భారత్‌పై అమెరికా

## సుంకాలు



**న్యూఢిల్లీ:** భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో రష్యాతో సంబంధాలు మరింత బలపడ్డాయి. ఇటీవల, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మాస్కోలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలిశారు. తాజాగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ సైతం రష్యాను సందర్శించి, ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌ను కలుస్తారని వార్తలు వచ్చాయి. అయితే, ఈ నెల 21న మాస్కోలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ సమావేశం అవుతారని సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్‌లో రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఈ సమావేశంలో కీలక అంశాల్లో సహకారంతో పాటు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య సైనిక సాంకేతిక సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. భారతదేశంలోని రష్యన్ రాయబార కార్యాలయం ఈ సమాచారాన్ని వెల్లడించింది. అలాగే, పౌర విమానాల తయారీ, మెటలర్జికల్ పరిశ్రమ, రసాయన పరిశ్రమ వంటి ఇతర వ్యూహాత్మక

### యూరియా కోసం రోడ్డెక్కిన

## అన్నదాతలు

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై హరీశ్‌రావు ఫైర్



**సిద్దిపేట :** యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు రైతులు. కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు

### నిలిచిపోయిన కొత్వాల్‌గూడ

## ఎకో పార్క్ పనులు

### కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొత్వాల్‌గూడ ఎకో పార్క్ పనులు ఆలస్యంపై రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవ కంటే రాజకీయాలు, ప్రచారానికే అధిక ప్రాధాన్యత ఇస్తోందంటూ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత, నిర్లక్ష్యం వల్లే కొత్వాల్‌గూడ ఎకో పార్కు పనులు నిలిచిపోయాయన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రెండేండ్ల క్రితమే మెజార్టీ భాగం పనులను పూర్తి చేసింది. అయినా ఈరోజు వరకు పార్క్ ప్రారంభం కాని దుస్థితి. కొత్వాల్‌గూడ ఎకో పార్క్.. హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ స్థాయి పార్క్. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అసమర్థత, నిర్లక్ష్యం ప్రధాన లక్షణాలుగా మారాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సౌకర్యాలు, అభివృద్ధి పనులు పక్కనపెట్టి ప్రచార యాత్రలకే ప్రాధాన్యత ఇస్తుస్తోంది. హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్ అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ అశక్తతతో నిలిచిపోయింది. ప్రభుత్వం నిస్సహాయ పాలనఅంటూకేటీఆర్‌మండిపడ్డారు.

### ఓటర్ ఫ్రెండ్లీగానే ఉంది కదా సర్ వివాదంపై

## సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



**బీహార్:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాల కంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణ లో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది.అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

### రాహుల్ గాంధీతో టచ్‌లో ఉంటారు చంద్రబాబుపై

## జగన్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన ఆరో పణలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. తాడేపల్లిలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పై సైతం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని లేవనె త్తుతున్న రాహుల్ గాంధీ.. కర్నాటక, మహా రాష్ట్ర గురించి మాత్రమే మాట్లాడుతున్నారని.. ఏపీ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. దీనికి రాహుల్ గాంధీతో చంద్రబాబు టచ్‌లో ఉండడమే కారణమన్నారు. ఏపీ గురించి ఎందుకు మాట్లాడరని.. ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు ఫలితాలకు మధ్య 12.5శాతం ఓట్ల తేడా ఉందన్నారు. 48లక్షల ఓట్లు ఎలా పెరిగాయని.. ఇది ఎలా సాధ్యమని నిలదీశారు. రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడకపోవడానికి కారణం రేవం త్‌రెడ్డి ద్వారా హాట్‌లైన్‌లో రాహుల్ గాంధీతో చంద్రబాబు టచ్‌లో ఉంటారని విమర్శించారు.ఈ సందర్భంగా ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో శాంతిభద్రతలు లేవనేందుకు పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన దాడులే నిదర్శ నమన్నారు. కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపిం చడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

### మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయ్

## పాక్ ప్రధానిపై ఒవైసీ మండిపాటు



**న్యూఢిల్లీ:** సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంపై తాజా హెచ్చరికలు చేసిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఘాటుగా జవాబిచ్చారు. నాన్సెన్స్ మాటలు మాట్లాడొదన్నారు. 'మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయ్' అంటూ హెచ్చరించారు.శత్రువుకు తిరుగులేని గుణపాఠం చెబుతామంటూ పాక్ ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఒవైసీ మాట్లాడుతూ.. 'మా వద్ద బ్రహ్మోస్ (క్షిపణలు) ఉన్నాయి. ఆయన ఇలాంటి చెత్తమాటలు మాట్లాడకూడదు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవు. అయిందేదో అయింది' అని అన్నారు. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ ఇంతకుముందు తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అది కూడా అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. దీనిపై ఎంఈఏ ప్రకటన చేయడం కాకుండా మోదీ ప్రభుత్వం రాజకీయ స్పందనను తెలపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ విషయంపై తన నిరసన వ్యక్తం చేయడంతో పాటు అమెరికా వద్ద బలంగా ఈ అంశాన్ని లేవనెత్తాలని అన్నారు.

# భారీవర్ష సూచనలు నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్ మాధురి , నారాయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్, ఉమా హారతి , జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించి ,వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య దిశా నిర్దేశం చేశారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. జిల్లాలో ఒకేసారి వర్షం కురిసే అవకాశం లేదని , అయితే అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ,సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.వాగులు , చెరువులు వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్య కారులు చేపల వేటకి వెళ్లరాదని ,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు . రెవిన్యూ,పోలీస్, అధికారులు వాగుల వద్ద ఉంది ఎప్పటి కప్పుడు నీటి ఉధృతిని పరిశీలించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి వరద నీరు వచ్చే అవకాశంవున్న ప్రాంతాలనుగుర్తించాలని అన్నారు .వర్షాలకు కూలిపోయే అవకాశం వున్న పాత ఇండ్లు ముందుగానే గుర్తించాలని వారికి ముందుగానే పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే బృందాలను సిద్ధంగా ఉంచాలని , విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ,విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, తీగల సమీపంలో ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు .వర్షాలకు దెబ్బతిన్న రహదారులనుండి వెంటనే ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయాలి. మరమ్మత్తులు తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు .పఠాన్ చెరువు నియోజకవర్గం పరిధి, హెచ్ఎండిఏ పరిధిలోని కాలనీలలో పర్యటించి లోతట్టు ప్రాంతాలను గుర్తించి సహాయకచర్యలు చేపట్టాలని ఆదేశించారు . జాతీయ రహదారులు,ఇంటర్నల్ రోడ్లలో నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు . గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకుని జిల్లా పంచాయతీ అధికారి వరకు, ఆశాలు, ఏఎన్ఎంల నుండి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరకు ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సెలవులను కూడా రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కారణంగా ప్రజలు ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ఉండే విధంగా,కాచి వడ పోసిన నీరు తాగాలని టామ్ టామ్ ద్వారా తెలియచేయాలని అన్నారు. సింగూరు జలాశయం గేట్లు తెరువనున్న నేపథ్యంలో దిగువన ఉన్న గ్రామాలను అధికారులు అప్రమత్తం చేయాలని ఆదేశించారు . వరద నీటి ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున మత్స్య కారులు చేపల వేటకు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలనీ అధికారులను ఆదేశించారు . రాత్రి వేళల్లో ప్రత్యేక కాపలా సిబ్బందిని నియమించి పహారా ఏర్పాటు చేయాలన్నారు . విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, వైద్యారోగ్యం, పురపాలక శాఖ , తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, నేడు గురువారం (ఆగస్టు 14) జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఐఈఓ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వీడియో సమీక్ష సమావేశం లో పంచాయతీరాజ్, రెవెన్యూ ,ఇరిగేషన్ ,విధ్యుత్ శాఖ , ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు .

# బొల్లారంలో బలవంతపు నీటి బిల్లులు వసూలు



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** బొల్లారంలో ప్రజల నుంచి బలవంతంగా నీటి బిల్లులు వసూలు చేయడాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి బుధవారం తీవ్రంగా ఖండించారు. నీటి కలుషితం దృష్ట్యా ప్రజలకు ఉచితంగా మంచినీరు అందించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎండీ అశోక్ కుమార్ ను కలిసి వినతి చేశారని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. మీటర్లు ఏర్పాటు చేసి బిల్లులు వేయడంసరికాదని,దీనిపైబీజేపీఆధ్వర్యంలోఆందోళనల చేపడతామని ఆమె హెచ్చరించారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాలని కోరారు. మండల స్థాయిలో కంట్రోల్ రూం లు ఏర్పాటుచేసి విద్యుత్తు, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులకు గండ్లు పడకుండా చూడాలని సూచించారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల పరిధిలో డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక నాయకులతోపాటు పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు

# నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- పోచారం, పటాన్చెరు సింఫనీ కాలనీల పరిధిలో 10 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింఫని కాలనీలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం లో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సబ్షేషన్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు పల్లెలు పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వంతో చర్చించి నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయించుకోవడం జరుగుతోందని తెలిపారు. నిరంతరాయ విద్యుత్ తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లతోపాటు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- 7 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కంచర్ల శోభ వైద్య చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, మహేష్ యాదవ్ చికిత్స నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసిలు మంజూరయ్యాయి. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.

# ప్రాణాలైనా అర్పిస్తాను వర్గీకరణ రద్దయ్యే వరకు పోరాడుతాము

**-జాతీయ ఉపాధ్యక్షుడుగా ఉసిల్ల మల్లయ్య నియామకం**

**- డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు**



**వరంగల్,వాస్తవ తెలంగాణ న్యూస్:** మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం వరంగల్ జిల్లా కేంద్రం లోని వరంగల్ మున్సిపల్ కార్యాలయంముందు డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు మన్నె నర్సింగం అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు హాజరు అయి హాలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ చేసినారు అనంతర మాట్లాడుతూ డిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద 19 20 21 తేది లో జరుగు నిరసన ధర్నా కార్యక్రమం ను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంవర్గీకరణ పై తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు రాజ్యాంగానికి విరుద్ధంగా వర్గీకరణ చేసిన రెండు రాష్ట్రాల్లో మాలల సత్తా చాటుత నన్నారు వర్గీకరణ రద్దు కొరకు ప్రాణాలు అయిన అర్పిస్తాం అని హెంచరించారు జాతీయ ఉపాధ్యక్షులు గా ఉసిళ్ళ మల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం జాతీయ అధ్యక్షుడు డా పసుల రాంమూర్తి చేతుల మీదుగా అందచేశారు రాష్ట్ర కమిటీ సభ్యులు గ పసుల అశోక్ చక్రవర్తి కీ కూడా నియామక పత్రం అందచేశారు ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఉసిళ్ళ మల్లయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు పసుల అశోక్ చక్రవర్తి వరంగల్ జిల్లా కార్యదర్శి కారు శ్రీపాల్ అఖిల్ వరంగల్ జిల్లా మహిళ అధ్యక్షురాలు మాల కుమ్మరి త్రివేణి జిల్లా మహిళ నాయకురాలు మలకుమ్మరి స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలు వద్దు: సీఐ నయీముద్దీన్ పిలుపు, విద్యార్థులకు అవగాహన



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సీఐ నయీముద్దీన్ అవగాహన కల్పించారు. డ్రగ్ రహిత, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యత వహించాలని ఆయన సూచించారు.విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించి, అనంతరం వారికి నూతన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి



**- పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించండి**

**- బిహెచ్ఇఎల్ ఈడీని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**రామచంద్రపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.బుధవారం బిహెచ్ఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు. ప్రధానంగా పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పిస్తే నిరుద్యోగ సమస్యతోపాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని.. అర్హత కలిగిన నిరుద్యోగులు అందరూ సెప్టెంబర్ 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని.. భవన నిర్మాణం కోసం సి ఎస్ ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. దీంతోపాటు ఇక్రిస్టాట్ ఫెన్సింగ్ ఏరియాలో గల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయితే స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని కోరారు. త్వరలోనే సంస్థ ఉన్నత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బిహెచ్ఈఎల్ ఏజిఎం సురన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## మరోసారి కోర్టుకు మిథున్‌రెడ్డి



**రాజమండ్రి, ఆగస్టు13:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు ఈరోజుతో రిమాండ్ ముగిసింది. రిమాండ్ ముగియడంతో వైసీపీ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని విజయవాడ ఏసీబీ కోర్టుకు రాజమండ్రి పోలీసులు (బుధవారం) తరలించారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో మిథున్‌రెడ్డి ఉన్న విషయం తెలిసిందే. అయితే, లిక్కర్ స్కామ్ కేసులో రెండోసారి విధించిన రిమాండ్ గడువు ముగియడంతో మిథున్ రెడ్డిని విజయవాడ ఏసీబీ కోర్టులో పోలీసులు హాజరు పరిచారు. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి మిథున్ రెడ్డిని రోడ్డు మార్గంలో ఎస్కార్ట్ పోలీసులు విజయవాడకు తీసుకువచ్చారు. గత నెల(జులై) 20వ తేదీ నుంచి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్నారు ఎంపీ మిథున్ రెడ్డి. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డితో సహా మరో ముగ్గురి బెయిల్ పిటిషన్‌పై తీర్పును విజయవాడ ఏసీబీ కోర్టు వెల్లడించనున్నది. మిథున్‌రెడ్డిని విజయవాడ ఏసీబీ కోర్టుకు తరలిస్తున్న నేపథ్యంలో రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద బారికేడ్లతో భారీ భద్రత ఏర్పాటు చేశారు.

## లిక్కర్ కేసు నిందితులను ఏసీబీ కోర్టులో హాజరుపరిచిన సిట్



**విజయవాడ:** ఏపీ లిక్కర్ కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. తాజాగా.. (బుధవారం) లిక్కర్ కేసులోని 12 మంది నిందితులను ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ క్రమంలో కోర్టులో రాజ్ కసిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సిట్ అధికారులపై విమర్శలతో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో లిక్కర్ కేసులో భాగంగా సిట్ సీజ్ చేసిన రూ.11 కోట్లపై తనకు అనుమానాలు ఉన్నాయని రాజ్ కసిరెడ్డి కోర్టులో వాదించారు. అధికారులు రూ.11 కోట్ల విషయంలో.. ఆధారాలు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కాల్ డేటా రికార్డ్స్‌ను స్వచ్ఛంద సంస్థతో విచారణ జరిపితే.. అసలు విషయం బయటకు వస్తాయని కోర్టుకు విన్నవించుకున్నారు. సీబీఐ, సిట్ కలిసి ఆధారాలను ధ్వంసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. అయితే గతంలో కూడా సిట్ అధికారులపై రాజ్ కసిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తనకు బెయిల్ రాకుండా అడ్డుకునేందుకు సిట్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఎక్కడెక్కడో పట్టుకున్న డబ్బును తనకు లింక్ చేసి కట్టుకథలు అల్లుతోందన్నారు. సిట్ స్వాధీనం చేసుకున్న రూ.11 కోట్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని గతంలో రాజ్ కసిరెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణం వీటిల్లో మహిళలకు ఫ్రీ జర్నీ వర్తించదు




**అమరావతి :** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం మరో 2 రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ పథకం కింద నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు మాత్రం ఈ పథకం వర్తించదు. అలాగే, తిరుమల–తిరుపతి ఘాట్ రోడ్‌లో తిరిగే సప్తగిరి, పొరుగు రాష్ట్రాలకు వెళ్లే అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. అలాగే నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సులకు ఈ పథకాన్ని మినహాయింపు ఇచ్చారు. అలాగే కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మధ్య తిరిగే ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం కల్పించలేదు సర్కార్. అటు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఫ్రీ జర్నీ స్కీమ్ అమలౌతుంది. ఏపీలో నివాసం ఉంటున్నట్టు ధృవీకరణ ఉంటేచాలు, బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు ఉచిత ప్రయాణం చెయ్యొచ్చు. అర్హులైన ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు ఇస్తారు. ఆ ఖర్చు మొత్తాన్ని కి ప్రభుత్వమే పరిహారంగా చెల్లిస్తుంది. అటు.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటౌతాయి. టిమ్ మెషిన్లలో సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసి, జీరో టికెటింగ్‌పై కండక్టర్లకు శిక్షణ ఇచ్చింది ఆర్టీసీ. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాలు కూడా మెరుగుపరుస్తారు. సాంకేతికపరంగా కూడా ఆర్టీసీ సన్నద్ధంగా ఉంది. టిమ్ మెషిన్లలో సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసి, జీరో టికెటింగ్‌పై కండక్టర్లకు శిక్షణ ఇచ్చింది. అవగాహన కోసం డిపోల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రుల పర్యటన




**అమరావతి:** ఏపీ సచివాలయంలో కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం ముగిసింది. సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై చర్చ జరిగినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. చర్చలో భాగంగానే జిల్లాల, మండలాల, గ్రామల సరిహద్దుల మార్పులపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. గత వైసీపీ హయాంలో అస్తవ్యస్తం..గత వైసీపీ ప్రభుత్వం 26 జిల్లాల విభజన ప్రక్రియను అస్తవ్యస్తం చేసిందని మంత్రి అనగాని ఆరోపించారు. గత ప్రభుత్వం తొందరపాటు తనంలో విభజన చేపట్టిందని విమర్శించారు. గత నాయకుల ఒత్తిళ్లతో అధికారులు ప్రజాభిప్రాయం మేరకు పనిచేయలేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికే ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు. జిల్లాల్లో మంత్రుల పర్యటన..ఈ నెల 29, 30న మంత్రులు 2 బృందాలుగా విడిపోయి జిల్లాల్లో పర్యటిస్తారని మంత్రి అనగాని స్పష్టం చేశారు. 13 ఉమ్మడి జిల్లాల హెడ్ క్వార్టర్లలో ప్రజలతో, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారని వివరించారు. సెప్టెంబర్ 2 నాటికి గ్రీవెన్స్ పూర్తిచేస్తామని చెప్పారు. జిల్లాల పర్యటనల అనంతరం అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి.. సీఎం చంద్రబాబుకు నివేదిక అందిస్తామని మంత్రి అనగాని వెల్లడించారు.

# చంద్రబాబు ప్రపంచానికే బ్రాండ్





**అమరావతి, ఆగస్టు13,:** రోగులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ఎన్నో అవార్డులు వచ్చాయని.. అత్యుత్తమ క్యాన్సర్ ఆస్పత్రిగా దేశంలో మంచి పేరు తెచ్చుకుందని ఆ ఆస్పత్రి చైర్మన్, ప్రముఖ నటుడు, తెలుగుదేశం హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. క్యాన్సర్ ఆస్పత్రి లాభాపేక్ష కోసం కాదని..బాలకృష్ణ ఉద్ఘాటించారు. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ వ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ నందమూరి తర్వాత కొన్ని అంధకార పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పుకొచ్చారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని.. దీంతో తాము ఆస్పత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయామని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దాతల సహకారంతో ఆస్పత్రి నడుస్తోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని తమ క్యాన్సర్ ఆస్పత్రికి కూడా ఎన్నో అవాంతరాలు అధిగమించి నిర్మాణం పూర్తి చేశామని గుర్తుచేసుకున్నారు. బుధవారం అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ పాల్గొని ప్రసంగించారు. 2019లో క్యానర్ ఆస్పత్రికి శంకుస్థాపన. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందని నందమూరి బాలకృష్ణ గుర్తుచేశారు. తర్వాత ఏపీలో కొన్ని అంధకార పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పుకొచ్చారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించిందని.. దీంతో తాము ఆస్పత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయామని వివరించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు చేపట్టామని ఉద్ఘాటించారు. ఇవాళ పండుగ వాతావరణంలో ఆస్పత్రి పనులు ప్రారంభించామని వెల్లడించారు. అమరావతిలో రాత్రి భారీ వర్షం కురిసిందని, అయినా ముహూర్తం ప్రకారం పనులు ప్రారంభించామని తెలిపారు. వర్షం రూపంలో భగవంతుడు తమపై ఆశీస్సులు కురిపించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ వ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా దివంగత నేత కోడెల శివప్రసాద్ చేసిన సేవలు గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు నందమూరి బాలకృష్ణ.తక్కువ ఖర్చుతో వైద్యం.'అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించాలనేది మా తల్లి బసవ తారకం కోరిక. ఆమె కోరిక మేరకు అత్యున్నత వైద్యాన్ని క్యాన్సర్ రోగులకు అందిస్తున్నాం. క్యాన్సర్ రోగులకు రేడియేషన్ కోసం అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చాం. మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాం. క్యాన్సర్ నిపుణులు నోరి దత్తాత్రేయ ఈ ఆస్పత్రికి ఇస్తున్న సహకారం మరువలేనిది. అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రికి మొదటి విడతలో రూ.750 కోట్లు ఖర్చు చేస్తున్నాం. దీని కోసం ప్రపంచం వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు, దాతలు ముందుకు వస్తున్నారు. మొదటి విడత పనులు 2028లోగా పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తాం. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్రానికి మా కృతజ్ఞతలు. గుండె జబ్బుల స్థానంలో క్యాన్సర్ జబ్బులు ఇటీవల పెరిగాయి. క్యాన్సర్ పరిశోధనలు కూడా ఇక్కడే నిర్వహించేలా సౌకర్యాలు కల్పిస్తాం' అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.ఎన్టీఆర్ కుమారుడుగా పుట్టడం నా అదృష్టం.'ఎన్టీఆర్ కుమారుడుగా పుట్టడం నా అదృష్టం. ఆయన ఒక ఆదర్శ పురుషుడు, నటనకు ఒక అలంకారం. చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు, మరణం లేని చిరస్మరణీయులు.. ఆయన లాంటి జీవితం ఎవరికి రాదు, ప్రపంచంలోనే గొప్ప నటుడు. ప్రతి తెలుగు బిడ్డకు ఎన్టీఆర్ ఒక ధైర్యం. బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయంగా పైకి తెచ్చిన వారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన నాయకుడు. ఎన్టీఆర్ లాగా చంద్రబాబు నాయుడు కూడా సంక్షేమం అమలు చేస్తున్నారు. అమరావతి రైతులకు తలవంచి నమస్కరిస్తున్నా. చంద్రబాబు ప్రపంచానికే బ్రాండ్. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు లాభం చేకూరలా రాజధాని నిర్మాణం చేస్తున్నారు. హిందూపూర్ ప్రజలను కూడా అభినందనలు. నన్ను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.. చంద్రబాబు నాకన్నా వేగంగా పరిగెడుతున్నారు. నేను తెలుగు సినిమా పరిశ్రమకు వచ్చి 50 ఏళ్లు. నన్ను ఆదరించిన వారికి ధన్యవాదాలు. నా అభిమానులకు కృతజ్ఞతలు. నేను ఈ సమాజంలో ఒక కర్షకుడిని. ఇప్పటికే నా నాలుగు సినిమాలు వరుస హిట్లు. అఖండ -2 కూడా భారీ విజయం సాధిస్తుంది. బాలకృష్ణ అంటే అటూ రాజకీయం..ఇటు సినిమా రంగం అయినా ఒకటే' అని అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.బాలకృష్ణ వేగానికి త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి ఆస్పత్రి: నోరి దత్తాత్రేయుడుఅమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం ప్రారంభించడం సంతోషంగా ఉందని క్యాన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు వ్యాఖ్యానించారు. బాలకృష్ణ వేగానికి త్వరలోనే అమరావతిలో ఆస్పత్రి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిలో సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. 2028లో ఆస్పత్రి వైద్య సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని రకాల క్యాన్సర్ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని నోరి దత్తాత్రేయుడు పేర్కొన్నారు.

## ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద రెవెన్యూశాఖ అలర్ట్



**అమరావతి ఆగస్టు13:** ప్రకాశం బ్యారేజ్?కు వరద నీరు భారీగా పోటెత్తిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రి కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ సచివాలయంలో రెవెన్యూశాఖ అధికారులతో మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద ముంపు కాలనీల్లో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో రెవెన్యూశాఖ అధికారులతో మంత్రి అనగాని సత్యప్రసాద్ (బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద ముంపు కాలనీల్లో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. అవసరమైతే ప్రజలను ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రజల సహాయార్థం విజయవాడ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో పుకార్లను, వదంతులను నమ్మవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ నెంబర్ 9154970545కు కాల్ చేయాలని కోరారు. ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకు రెవెన్యూ అధికార యంత్రాంగం, సిబ్బంది, ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ మార్గనిర్దేశం చేశారు .

## ఎన్నికల సంఘాన్ని కలిసిన టీడీపీ నేతలు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం నేతలు (బుధవారం) కలిశారు. పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఏపీ ఎన్నికల కమిషనర్‌ను మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, విద్య మౌలిక వసతుల కమిటీ ఛైర్మన్ రాజశేఖర్ కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో టీడీపీ నేతలు మాట్లాడారు. అరాచకానికి, రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనకు జగన్ మోహన్ రెడ్డి మారుపేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపణలు చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ అధోగతిపాలు చేశారని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లో జెడ్పీటీసీ ఉప ఎన్నికలు జరగడాన్ని ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనపై ఎలక్షన్ కమిషన్ సంతోషాన్నివ్యక్తం చేసిందని తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎలక్షన్ పూర్తి అయ్యాక వైసీపీ అభ్యర్థులు, నేతలు మాట్లాడిన మాటలపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఒక పోలీసు అధికారిని బాడీ షేమింగ్ చేస్తారా అని నిలదీశారు. వైసీపీ నేతల రిగ్గింగ్, దుర్మార్గం, బూత్ క్యాప్చరింగ్ లేకుండా పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు జరిగాయని వర్ల రామయ్య పేర్కొన్నారు. జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు: ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధతల్లికి వందనం ద్వారా లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే దానిని రాక్షస పాలన అని జగన్ ఎలా అంటారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మించడం, సంపద సృష్టించడం జరుగుతుంటే దానిని రాక్షస పాలన అంటారా అని ఫైర్ అయ్యారు. 71శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ధ్వంసం చేస్తే, ఆ పనులను కూటమి ప్రభుత్వం గాడిన పెట్టడాన్ని ఏమంటారని నిలదీశారు. క్రిమినల్స్‌కి సీట్లు ఇచ్చిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. టీడీపీ నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి కామెంట్లు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. త్వరలో మార్ఫింగ్‌ల నిగ్గు తేలుస్తామని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వార్నింగ్ ఇచ్చారు. అధికారులను నిందిస్తారా: దేవినేని ఉమామహేశ్వరరావుఏపీలో గత ఐదేళ్ల జగన్ పాలనలో రెండు వేలకు పైగా ఎంపీటీసీలను ఏకగ్రీవం చేసుకున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపణలు చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో వందకుపైగా జెడ్పీటీసీలు ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. అధికారులను నిందిస్తారా.. డీఐజీ కోయ ప్రవీణ్ ఎలక్షన్లు జరిపిస్తే ఆయన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతారా అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలలో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. శాసన సభకు జగన్ వచ్చి ప్రశ్నిస్తే.. 164 మంది కూటమి ఎమ్మెల్యేలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమకు న్యాయ వ్యవస్థల మీద గౌరవం ఉండటంతోనే కోర్టులకు వెళ్తున్నామని ఉద్ఘాటించారు. పోలీసు అధికారులను అపహాస్యం చేసిన దానిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ని కోరామని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.వైసీపీని బహిష్కరించాలి: ఎమ్మెల్యే బోడే ప్రసాద్దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు. వైసీపీ గుర్తింపుని ఎన్నికల సంఘం శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా జగన్, ఆయన పార్టీని బహిష్కరించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు.

## ఆక్వాకల్చర్ కమిటీ తొలి సమావేశం అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు



**అమరావతి:** రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ఆక్వాకల్చర్ యూనిట్లు తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. లైసెన్స్ జారీ ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. మత్స్యరంగ అభివృద్ధికి ప్రణాళికలు..రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఇది రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన అక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రోయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటుందని చెప్పుకొచ్చారు.సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. .ఆక్వా రైతులకు మేలు జరిగేలా సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. సుంకం తక్కువ ఉన్న దేశాలకు రొయ్యలను ఎగుమతి చేస్తే రైతులకు నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. అలాగే.. చేపల ఎదుగుదలకు చికెన్ వ్యర్థాలను చేపల చెరువలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెరువుల యజమానులపై కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధికి పాటుపడుతుందని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## రిమాండ్ పొడిగింపు కోర్టు వద్ద చెవిరెడ్డి హల్‌చల్



**విజయవాడ, ఆగస్ట్ 13:** లిక్కర్ స్కామ్ కేసులోని 12 మంది నిందితులకు ఏసీబీ కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆగస్ట్ 26వ తేదీ వరకు వీరికి రిమాండ్ పొడిగిస్తున్నట్లు ఏసీబీ కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం నిందితులను కోర్టు నుంచి పోలీసులు జైలుకు తరలించారు. ఆ క్రమంలో వారిని జీపు ఎక్కించే క్రమంలో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మరోసారి హడావుడి చేశారు. తానేమీ తప్పు చేయలేదని.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికించారంటూ చెవిరెడ్డి ఆవేశంతో బిగ్గరగా అరిచారు. అంతేకాకుండా.. అక్రమంగా తమపై కేసులు పెట్టిన అధికారులు తప్పకుండా శిక్ష అనుభవిస్తారంటూ మండిపడ్డారు. తాను బ్రాహ్మణ పిల్లల కోసం వేద పాఠశాలను నడుపుతున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా మొదటి నుంచీ తాను మద్యానికి దూరమని స్పష్టం చేశారు. తాను మద్యం ముట్టను.. విక్రయించను.. విక్రయించలేదంటూ చెవిరెడ్డి బిగ్గరగా వ్యాఖ్యలు చేశారు. అయితే తమపై రాజకీయంగా కక్ష ఉంటే మరో కేసు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తాను చిన్ననాటి నుంచి దూరం పెట్టిన మద్యం కేసును తనపై మోపడం అన్యాయమన్నారు. ఈ ప్రభుత్వ పెద్దలు తప్పు చేశారని విమర్శించారు. దానిని కప్పి పుచ్చుకునేందుకు ఇంకో తప్పు చేస్తున్నారని ఆరోపించారు. భగవంతుడు అన్నీ చూస్తూ ఉంటాడు.. తప్పకుండా తగిన శిక్ష అనుభవిస్తారంటూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి నిప్పులు చెరిగారు.

# సీఎంపై బీజేపీ రాష్ట్ర చీఫ్ విమర్శలు ఓటమి భయంతోనే కొత్త పథకాలు

### - సీఎంస్టాలిన్‌పై నయినార్ నాగేంద్రన్ విమర్శలు



**చెన్నై:** వచ్చే యేడాది జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి తుడిచిపెట్టుకుపోతుందన్న భయంతో ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ నోరు తిరగని పేర్లతో కొత్త పథకాలను ప్రారంభిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ధ్వజమెత్తారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం టి.నగర్ థామ్సరోడ్డులో 'సేవావారం' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన నిరుపేదలకు విసనకర్రలు, చేటలు, తాటాకుల చాపలను అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వినోజ్ పి.సెల్వం, జిల్లా శాఖ అధ్యక్షుడు గిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్రన్ మాట్లాడుతూ ఈ యేడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇంటింటా జరుపమంటూ బీజేపీ జాతీయ కమిటీ ఆదేశించిందని, ,ఆ మేరకు రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలోనూ జెండా పండుగను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. సెప్టెంబర్ 2 వరకు ఈ వేడుకలను కొనసాగించాలని కూడా పార్టీ అధిష్టానవర్గం సూచించిందని చెప్పారు. దేశంలో చేతివృత్తి కళాకారులు తయారు చేసే వస్తువులను ఉపయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తాము సేవావారం కార్యక్రమంలో విసనకర్రలు, తాతాకుల చాపలను పేదలకు ఉచితంగా అందిస్తున్న తెలిపారు. కాగా రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని నాగేంద్రన్ విమర్శించారు. రాష్ట్రమంతటా విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని సింగపూరు నుండి తరలించిన రూ.7 కోట్ల గంజాయిని విమానాశ్రయంలో పట్టుకున్నారని తెలిపారు. డీఎంకే ప్రభుత్వం గత వారం రోజులుగా ప్రకటించిన పథకాలన్నీ నాలుగేళ్ళ క్రితం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో అమలు చేయాల్సినవని, ఎన్నికల భయంతోనే స్టాలిన్ ఈ పథకాలను హడావుడిగా ప్రారంభిస్తున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ కూటమిలోకి మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వంను చేర్చుకునే విషయంపై సరైన సమయంలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని విలేఖరులడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

# రాష్ట్రంలో దశలవారీగా మద్యం దుకాణాల మూసివేత

### - మంత్రి ఎస్.ముత్తుస్వామి



**చెన్నై:** రాష్ట్రంలో దశలవారీగా టాస్మాక్ మద్యం దుకాణాలను మూసివేయడంపై ప్రభుత్వం పరిశీలిస్తోందని గృహ, ఎక్సైజ్‌శాఖ మంత్రి ఎస్.ముత్తుస్వామి పేర్కొన్నారు. ఈరోడ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో టాస్మాక్ మద్యం చిల్లర దుకాణాలను పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ఈ నాలుగేళ్లలో 500 దుకాణాలు మూసివేసినట్లు మంత్రి తెలిపారు. టాస్మాక్ దుకాణాలు లేని ప్రాంతాల్లో కల్తీసారాయి,పొరుగురాష్ట్రాల నుంచి చట్టవిరుద్ధంగా తరలించే మద్యం విక్రయించకుండా అడ్డుకోవాలనే లక్ష్యంతోనే డీఎంకే ప్రభుత్వం టాస్మాక్ దుకాణాలను నడుపుతోందని తెలిపారు. టెట్రా ప్యాకెట్లలో మద్యం విక్రయించడంపై రాజకీయ పార్టీలు, ప్రజలు న్యాయస్థానం తెలిపే అభిప్రాయాన్ని బట్టి నిర్ణయం తీసుకుంటామన్నారు. మద్యం బాటిళ్లకు అదనంగా నగదు చేసిన 451 మంది ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

# వీధి కుక్కలపై సుప్రీం తీర్పును పరిశీలిస్తాం



**న్యూఢిల్లీ:** ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని వీధి కుక్కలను తొలగించాలంటూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాము పరిశీలిస్తామని సీజేఐ బీఆర్ గవాయ్ బుధవారంనాడు హామీ ఇచ్చారు. విచక్షణార హితంగా కమ్యూనిటీ డాగ్స్‌ను చంపకుండా గతంలో కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని న్యాయవాది ఒకరు సీజేఐ ముందు ప్రస్తావించారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని బహిరంగ ప్రదేశాల్లో తిరుగాడే వీధి కుక్కలను తొలగించాలంటూ ఆగస్టు 11న కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. న్యాయవాది సబ్మిషన్‌పై సీజేఐ స్పందిస్తూ, వేరే న్యాయమూర్తుల ధర్మాసనం ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినందున ఆ తీర్పు ఉత్తర్వులను పరిశీలిస్తామని చెప్పారు. ఆగస్టు 11న ఆదేశాలున్యా యమూర్తులు జేబీ పరిడివాలా, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆగస్టు 11న ఇచ్చిన తీర్పులో ఢిల్లీ-ఎన్‌సీఆర్ అధికారులు వీధి కుక్కలన్నింటినీ శాశ్వత షెల్టర్లకు సాధ్యమైనంత త్వరగా తరలించాలని ఆదేశించింది. వీధి కుక్కలు కరవడం వల్ల రాబిస్ వ్యాధి కేసులు పెరగడం, ముఖ్యంగా పిల్లలు వీటి బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మనుషుల ప్రాణాలు ముఖ్యమని అన్నారు. వీధి కుక్కల కోసం రాబోయే ఎనిమిది నెలల్లో సుమారు 5,000 వీధి కుక్కలకు షెల్టర్లు ఏర్పాటు చేయాలని ఢిల్లీ సర్కార్‌ను కోర్టు ఆదేశించింది. షెల్టర్ల సామర్థ్యం పెంచుతూ దీర్ఘకాలిక ప్లాన్ అమలు చేయాలని సూచించింది. ప్రజా భద్రత ముఖ్యమని, ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని పేర్కొంది. ఈ చర్యలను అడ్డుకునేందుకు ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా హెచ్చరించింది. కాగా, సుప్రీం తీర్పుపై పలు వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.


# కాంగ్రెస్ లో కలవరం రాజణ్ణపై వేటుతో నేతల్లో భయం భయం

### - విధానసౌధలో ఇదే హాట్ టాపిక్
### - సీఎల్పీలోనూ కీలక విషయాలపై సీనియర్ల మౌనం



**బెంగళూరు:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఓట్ల చౌర్యంపై పోరాటానికి సిద్ధమయ్యారు. కేంద్రంలోని బీజేపీతోపాటు వివిధ రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు రాహుల్‌గాంధీ తీరుపై మండిపడుతున్నాయి. ఇలా సాగుతున్న తరుణంలోనే రాష్ట్ర సహకారశాఖ మంత్రి రాజణ్ణ నగరంలోని మహదేవపురలో ఓట్ల చౌర్యం జరిగే సమయానికి ప్రభుత్వం మనదేనని వ్యాఖ్యానించారు. రాజణ్ణ ముక్కుసూటిగా వ్యవహరించేవారని, ఆయన చాలా సందర్భాలలో నోరు జారుతారనేది తెలిసిందే. ఇదే అవకాశంగా తీసుకుని కొందరు కీలకనేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. రెండు వారాల క్రితం పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ సుర్జేవాలాపైన కూడా తీవ్రమైన విమర్శలు చేశారు. అన్నింటిని కలిపి రాహుల్‌గాంధీకి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాన్ని రాహుల్‌గాంధీ తీవ్రంగ పరిగణించారు. రాష్ట్రంలో శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం ఎటువంటి నిర్ణయం తీసుకున్నా పెను ప్రభావం చూపనుందని సీఎం సిద్దరామయ్య తీవ్రమైన కసరత్తు జరిపారు. అందుకు రెండు కారణాలు ఉన్నాయి. రెండేళ్లుగా సీఎంకు అత్యంత ఆప్తుడిగా కొనసాగడం, మరోవైపు శాసనసభ సమావేశాలు ఉండడమే. నేరుగా రాహుల్‌గాంధీకి ముఖ్యమంత్రి ఫోన్ చేసి పరిస్థితిని వివరించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. కానీ ఫోన్‌లో రాహుల్‌గాంధీ శాక్ హిమ్... (అతడిని తొలగించు) అంటూ మరో మాట మాట్లాడకుండా ఫోన్‌కట్ చేసినట్లు సమాచారం. దీంతో ముఖ్యమంత్రి కూడా ఏ నిర్ణయం తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. వాస్తవానికి సోమవారం ఉదయం శాసనసభ సమావేశాలకు వచ్చేందుకు ముందే రాజణ్ణ, సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రిని కలిశారు. పరిస్థితిని వివరించారు. దీంతో రాజణ్ణ కూడా అధిష్టానం మాట వద్దని, మీ నిర్ణయం చెప్పండి అంటూ కోరినట్టు తెలుస్తోంది. మీరు రాజీనామా చేయమంటే ఒక్కక్షణం కూడా ఆలోచించనని తేల్చిచెప్పినట్టు సమాచారం. అక్క డే ఓ పేపర్‌లో రాజీనామా లేఖను రాసి పెట్టినట్టు తెలుస్తోంది. రాజీనామా లేఖ తీసుకున్నా రాహుల్‌గాంధీ ఆదేశాలు పాటించినట్టు ఉండదనే ముఖ్యమంత్రి, గవర్నర్‌కు లేఖ రాసి వెంటనే కేబినెట్ నుంచి రాజణ్ణను తొలగించాలని సిఫారసు చేశారు. ఆ తర్వాత కాసేపటికే రాజ్‌భవన్ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఈ ప్రక్రియ సాగుతున్న సమయంలో రాజణ్ణ విధానసౌధలోనే ఉన్నారు. సాయంత్రానికి రాజణ్ణను మరోసారి సీఎం నివాసానికి పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఆ తర్వాత మీడియా ముందుకు వచ్చిన రాజణ్ణ నాపై ఎవరు ఫిర్యాదులు చేశారో అన్నీ తెలుసునని సమయం వచ్చినప్పుడు చెబుతానని త్వరలోనే ఢిల్లీ వెళ్లి కారణాలు వివరిస్తానన్నారు. రాజణ్ణకు రాజీనామా చేసే అవకాశం కూడా లేకుండా అధిష్ఠానం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర పార్టీ నేతలలో గుబులు పట్టుకుంది. ఇక అధిష్ఠానానికి వ్యతిరేకంగా నోరు తెరవకూడదని అందరికీ గుణపాఠమైంది. మరోవైపు మంత్రుల్లో మార్పులు జరపాలని భావిస్తున్న అధిష్టానం నిర్ణయం తీసుకున్నా ఎదురు తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. మంగళవారం రాత్రి ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన సీఎల్పీ సమావేశంలో శాసనసభ సమావేశాలలో ఎదుర్కోవాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాజణ్ణ పరిణామంతో ఎవరూ గట్టిగా మాట్లాడే ప్రయత్నం కూడా చేయలేదని సమాచారం. మొన్న బీజేపీలో.. నేడు కాంగ్రెస్ లో..బీజేపీలో ఎమ్మెల్యేగా ఉంటూనే సొంతపార్టీ నాయకుల తీరును ఎండగట్టడం, ఎవరినైనా లెక్కచేయకుండా మాట్లాడేలా వ్యవహరించిన బసనగౌడ పాటిల్ యత్నాళ్‌పై పార్టీ అధిష్టానం కోలుకోలేని దెబ్బతీసింది. ఆయనను ఆరేళ్లపాటు పార్టీనుంచి సస్పెండ్ చేసింది. ఇక కాంగ్రెసలోనూ రాజణ్ణ అదే తరహాలోనే వ్యవహరించారు. ఎవరి విషయమైనా లెక్కచేయకుండా మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఏకంగా మంత్రి పదవినుంచి తొలగించారు. రాష్ట్రంలో రెండు పార్టీలకు చెందిన ఫైర్ బ్రాండ్ అనిపించుకున్న ఇద్దరిపై ఢిల్లీ పెద్దలు కోలుకోలేని దెబ్బతీశారు.

# పూరి ఆలయానికి భద్రతా ముప్పు గోడలపై హెచ్చరిక రాతలు




**పూరి:** ఒడిశాలోని పూరి ఆలయ భద్రతపై మరోసారి సందేహాలు నెలకొన్నాయి. ఆలయాన్ని ధ్వంసం చేస్తామంటూ 'మా ఠాకురాణి మందిరం' గోడలపై హెచ్చరికలతో కూడిన రాతలు బుధవారంనాడు కనిపించడం ఈ ఆందోళనలకు దారితీసింది. టెంపుల్ పరిక్రమ ప్రాజెక్ట్ పాత్ వే ఎంట్రన్స్ సమీపంలో ఈ ఆలయం ఉంది. గోడలపై రాసిన రాతల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు కూడా ఉండటంతో స్థానికులు, అధికార యంత్రాంగం ఉలిక్కిపాటుకు గురయ్యారు. ఆలయాన్ని ఉగ్రవాదులు ధ్వంసం చేయనున్నట్టు ఆ హెచ్చరిక రాతల్లో ఉంది. గోడలపై రాసిన రాతల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు కూడా ఉండటంతో స్థానికులు, అధికార యంత్రాంగం ఉలిక్కిపాటుకు గురయ్యారు. ఆలయాన్ని ఉగ్రవాదులు ధ్వసం చేయనున్నట్టు ఆ హెచ్చరిక రాతల్లో ఉంది. దీనితో పాటు పలుఫోన్ నెంబర్లు, 'కాల్ మి' అనే రాతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనితో పాటు పలుఫోన్ నెంబర్లు, 'కాల్ మి' అనే రాతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భద్రతపై అనుమా నాలుపరిక్రమ పాత్ వే దక్షిణ భాగంలో ఈ ఘటన చోటుచేసుకోవడం భద్రతా పరిస్థితిపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఏరియా నిరంతరం సీసీటీవీ, సెక్యూరిటీ గార్డుల పర్యవేక్ష ణలో ఉంది. అయినప్పటికీ గోడలపై రాతలను కనిపెట్టలేకపోవడం ప్రశ్నార్థకమవుతోంది. జగన్నాథ ఆలయం భద్రతకు సంబంధించిన ఆందోళనలు తలెత్తడం ఇదే మొదటిసారి కాదు. భద్రతను పటిష్టం చేయాలని కేంద్ర హోం శాఖ, ఎన్ఎస్‌జీ తరచు సిఫారసు చేస్తూనే ఉన్నాయి. అయితే పరిక్రమ పాత్ వే వెంబడి ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో చాలామటుకు పనిచేయడం లేదని తెలుస్తోంది. పోలీసులు ఏమన్నారంటే.

# బిహార్ బీజేపీ నేతలందరికీ రెండు ఓట్లు - ఆ పార్టీలో ఈసీ కుమ్మక్కు: తేజస్వి సంచలన ఆరోపణలు



**పట్నా :** కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)పై రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జేడీ) అగ్రనేత తేజస్వి యాదవ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. బిహార్‌లోని బీజేపీ నేతలు, కార్యకర్తలకు ఒకే అసెంబ్లీ స్థానాల్లో రెండు చొప్పున ఓటరు ఐడీల(ఈపీఐసీ)ను ఈసీ జారీ చేస్తోందని ఆయన ఆరోపించారు. విపక్ష నేతలు, కార్యకర్తల ఓట్లను మాత్రం తొలగిస్తోందన్నారు. తద్వారా రాష్ట్రంలోని ఓటరు జాబితాను తారుమారు చేసేందుకు బీజేపీతో కలిసి ఈసీ పనిచేస్తోందని తేజస్వి పేర్కొన్నారు. బుధవారం పట్నా లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకుముందు బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా గురించి తాము చెప్పామని, ఆ తర్వాతే అది నేరం, తప్పు అని అందరూ చెప్పడం మొదలుపెట్టారని గుర్తుచేశారు. ముజఫర్‌పుర్ మేయర్, ఆమె బంధువులకు రెండు ఓట్లుబిహార్‌లోని ముజఫర్‌పుర్ మేయర్, బీజేపీ నేత నిర్మలాదేవికి కూడా ఒకే అసెంబ్లీ స్థానంలో 2 ఓటరు ఐడీలు ఉన్నాయని తేజస్వి ఆరోపించారు. వాటిలోనూ సమాచారం భిన్నంగా ఉందన్నారు. నిర్మలాదేవికి చెందిన ఇద్దరు సమీప బంధువులకు కూడా 2 చొప్పున ఓటరు ఐడీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సందర్భంగా ఇతర రాష్ట్రాలకు చెందినవారి పేర్లను ఓటరు జాబితాల్లో చేర్చారని తేజస్వి ధ్వజమెత్తారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఇలా జరగడం దారుణమన్నారు. బిహార్ బీజేపీ ఇంఛార్జిపై ఆరోపణగుజరాత్ ప్రజలు ఇప్పుడు బిహార్ ఓటర్లుగా మారుతున్నారని తేజస్వి చెప్పారు. గుజరాత్ వాస్తవ్యుడైన బిహార్ రాష్ట్ర బీజేపీ ఇంఛార్జి భీఖూభాయ్ దల్సానియాకు కూడా పట్నాలో ఓటుహక్కు వచ్చిందన్నారు. భీఖూభాయ్ దల్సానియా 2024లో గుజరాత్‌లో ఓటు వేశారని, అయితే ఆయన పట్నాలోనూ ఓటరుగా ఉన్నారని తెలిపారు. భీఖూభాయ్ దల్సానియా గుజరాత్‌లో తన ఓటును డిలీట్ చేయించుకున్నారని చెప్పారు. లోక్‌సభ పోల్స్ జరిగి ఐదేళ్లయినా కాకముందే, ఈ విధంగా భీఖూభాయ్ రాష్ట్రాలను, ఓట్లను మార్చేస్తుండటం విడ్డూరంగా ఉందని తేజస్వి విమర్శించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక, భీఖూభాయ్ ఈ రాష్ట్రంలో ఓటును డిలీట్ చేయించుకొని ఏ రాష్ట్రానికి వెళ్తారో అని ఆయన ప్రశ్నించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఇలా జరగడం దారుణమన్నారు. బీజేపీ ఇప్పుడు ఈసీని రంగంలోకి దింపింది గత ఎన్నికల్లో విపక్షాలపైకి సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను విభాగాలను బీజేపీ పంపిందని, అవన్నీ పెద్దగా ప్రభావం చూపడం లేదని గ్రహించి ఈసీని రంగంలోకి దింపారని తేజస్వి వ్యాఖ్యానించారు. 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానూ ఓట్ల చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. ఆ పోల్స్‌లో అధికార, విపక్ష కూటముల మధ్య కేవలం 12వేల ఓట్ల తేడానే ఉందని గుర్తు చేశారు. కొన్నిచోట్ల 12 ఓట్లతో, 50 ఓట్లతో, 500 ఓట్లతో ఓడిపోయామని తేజస్వి చెప్పుకొచ్చారు. ఛండీగఢ్‌లోనూ పట్టపగలే ఇదంతా చేశారని, అయితే సీసీటీవీ కెమెరాలకు బీజేపీ వాళ్లు దొరికిపోయారని మండిపడ్డారు. అందుకే సీసీటీవీలను సైతం ఈసీ తొలగించిందని, వాళ్లు ఎంత తటస్థంగా ఉంటున్నారో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చన్నారు.

# సుప్రీంకోర్టు బయట కుక్క ప్రేమికుడిని కొట్టిన న్యాయవాది



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని నివాస ప్రాంతాల్లోని వీధి కుక్కలను వెంటనే షెల్టర్స్‌కు తరలించాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సోమవారం ఈ తీర్పు నేపథ్యంలో సుప్రీంకోర్టు బయట కుక్కల ప్రేమికులు నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో డాగ్స్ లవర్స్, లాయర్స్ మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఒక కుక్క ప్రేమికుడి చెంపపై న్యాయవాది కొట్టాడు. అక్కడున్న వారు జోక్యం చేసుకుని వీరిని విడిపించారు. ఈ వీడియో క్లిప్ తాజాగా వైరల్ అయ్యింది. కాగా, దేశ రాజధాని ప్రాంతమైన ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్‌లోని నివాస ప్రాంతాల్లో ఉన్న వీధి కుక్కలను షెల్టర్ హోమ్స్‌కు వెంటనే తరలించాలని అధికారులను సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. డాగ్ షెల్టర్ హోమ్స్‌లో కుక్కలను కట్టడి చేసే వ్యక్తులు, స్టెరిలైజేషన్, వెటర్నరీ నిపుణులు ఉండాలని సూచించింది. అలాగే అక్కడి నుంచి కుక్కలు పారిపోకుండా పర్యవేక్షించేందుకు సీసీటీవీలు కూడా ఏర్పాటు చేయాలని పేర్కొంది. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పుపై జంతు ప్రేమికులు, డాగ్ లవర్స్, ఇతర వర్గాల నుంచి విమర్శలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ తీర్పును సమీక్షించేందుకు సీజేఐ అంగీకరించారు.

# భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతాం పాక్ ప్రధాని హెచ్చరిక




**పాక్ :** సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. 'నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుంది' అని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టుబడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నాము' అని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు సగం ప్రపంచం అంతమవుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపునిచ్చారు. అమెరికా, పాక్ మధ్య బంధం మరింత బలపడుతోంది. ఇటీవలి ఇంధన ఒప్పందం తరువాత పాక్ కోరిక మేరకు బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్‌ను అమెరికా ఉగ్రసంస్థగా ప్రకటించింది. దీంతో, పాక్ సంబరాలు చేసుకుంటోంది. అయితే, బలొచిస్థాన్‌లోని సహజవనరులను దక్కించుకోవాలనే ఉద్దేశంతోనే అమెరికా పాక్ విజ్ఞప్తిని అంగీకరించిందని విదేశీ వ్యవహారాల నిపుణులు చెబుతున్నారు. బలోచ్ మాత్రం పాక్ దళాలపై దాడులు కొనసాగిస్తూనే ఉంది.

# ఒక్క ఎకరా లేకుండానే ఏపీకి సెమీకండక్టర్ యూనిట్
# తెలంగాణపై కేంద్రం వివక్ష: శ్రీధర్ బాబు ఫైర్



**హైదరాబాద్ :** పొరుగు రాష్ట్రం ఏపీలో సెమీకండక్టర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. రూ.4600 కోట్ల వ్యయంతో ఏపీ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలలో సెమీకండక్టర్ల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పీఎం మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లో భాగంగా ఇండియాలో మరో నాలుగు సెమీకండక్టర్ ప్రాజెక్టులు చేపట్టాలనే ప్రతిపాదనకూ కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. అయితే కేంద్రం నిర్ణయంపై తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని ట్వీట్ చేశారు. సెమీకండక్టర్ రంగంలో ప్రపంచ స్థాయి అధునాతన వ్యవస్థ, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపించిందని అన్నారు. అన్ని రకాల అనుమతులు, మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నా.. తెలంగాణను కాదని కనీసం ఒక్క ఎకరం భూమి కూడా కేటాయించని ఆంధ్రప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టును కేటాయించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణలో సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్ కోసం హైదరాబాద్ శివారు మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిందన్నారు. అన్ని రకాల సబ్సిడీలను, అనుమతులను రికార్డు సమయంలో పూర్తి చేసిందన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు సంచలన లేఖ



**సిద్దిపేట జిల్లా, ఆగస్టు13:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి (బుధవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు హరీష్‌రావు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్–6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు హరీష్‌రావు.అగ్రికల్చర్ అధికారులపై హరీష్‌రావు సీరియస్..మరోవైపు.. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు దీరిన రైతులను చూసి హరీష్‌రావు ఆగిపోయారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాటాడారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టామని గుర్తుచేశారు. ఏ గ్రామంలో ఎరువులు ఆ గ్రామంలోనే రైతులకు అందించామని వెల్లడించారు. గ్రామం నుంచి రైతు కాలు బయటపెట్టకుండా హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృథా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచామని తెలిపారు. నాలుగు రోజుల నుంచి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క లారీ ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు .ఓటీపీ విధానం తీసేయాలి.వెంటనే ఓటీపీ విధానం, ఒక బస్తా విధానాన్ని తీసేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. ఓటీపీ పేరిట రేవంత్ ప్రభుత్వం రైతులను వేధిస్తోందని విమర్శించారు. రైతుల అవసరాల అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మళ్లీ పాత రోజులు వచ్చాయని.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అని నిలదీశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై రూ.500 అదనపు భారం వేయడమేనని మండిపడ్డారు. నానో యూరియాతో రైతులకు ఎకరానికి రూ. 500 భారం పడుతుందని వాపోయారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తోందని ఆరోపించారు. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని విమర్శించారు హరీష్‌రావు .బీజేపీ ఎంపీలు విఫలం..తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీష్‌రావు ఫైర్ అయ్యారు. ఇద్దరు కేంద్రమంత్రులు తెలంగాణలో ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదని రైతుల ఉసరు ఉట్టిగా పోదని హెచ్చరించారు. 4 రోజుల నుంచి వ్యసాయ పనులు వృథా చేసుకొని రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీం రేవంత్‌రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయారు కానీ ఎరువుల కొరత ఎందుకు తీర్చలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తిట్లు ఎక్కువ.. పని తక్కువ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఎరువులు ఎలా వచ్చాయి.. కాంగ్రెస్ హయాంలో ఎందుకు రావు అని ప్రశ్నించారు. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# ఆరు రోజుల్లో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు : ఆర్టీసీ ఎండీ సజ్జనార్



**హైదరాబాద్ :** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహి ళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధి కంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొ న్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు.గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిం చారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీట ర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాం కాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగించుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయా ణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, ప్రశంసించారు.రద్దీలోనూ మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాలి
# ఆ మూడు జిల్లాల పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అండగా నిలవాలన్నారు కేటీఆర్.ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా, లేకపోయినా.. ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే, వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద నీరు నిలిచిన ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ఇప్పటికే వరద వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ప్రభుత్వ వైఫల్యం వలన ఇబ్బందులు పడుతుండడం పైన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలకు చెందిన పార్టీ లీడర్లు శ్రేణులు సహాయక చర్యల్లో మరింత చొరవ చూపాలన్నారు. ఈ మేరకు ఆ మూడు జిల్లాల పార్టీ నేతలతో కేటీఆర్ మాట్లాడారు. ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది. అందరూ ధైర్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# వర్షాల్లో వైద్య సేవలు నిరవధికంగా కొనసాగించండి
# : మంత్రి దామోదర ఆదేశాలు



**హైదరాబాద్, ఆగస్టు13 :** తెలంగాణ రాష్ట్రానికి (బుధవారం) నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షసూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహా సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలని.. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు మంత్రి దామోదర రాజనర్సింహ.తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తోండటంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ మేరకు ఆరోగ్యశాఖకు మంత్రి దామోదర రాజనర్సింహా కీలక సూచనలు చేశారు. వర్షాల్లో వైద్య సేవలు నిరవధికంగా కొనసాగించాలని ఆదేశించారు. గర్భిణుల కోసం అత్యవసర చికిత్సకూ సిద్ధంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు.అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలని మార్గ నిర్దేశం చేశారు మంత్రి దామోదర రాజనర్సింహ.హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, కరెంట్ పోయిన మరుక్షణమే జనరేటర్స్ ఆన్ చేసి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీషన్లను 24 గంటలు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలకు నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర రాజనర్సింహ దిశానిర్దేశం చేశారు.

# భద్రాద్రి దేవస్థానానికి ఐఎస్‌వో సర్టిఫికెట్

**- పత్రాలను ఈవోకు అందజేసిన దేవాదాయశాఖ మంత్రి సురేఖ**



**భద్రాచలం:** భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం మరో అరుదైన ఘనతను సాధించింది. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి దేవస్థానానికి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్‌వో) గుర్తింపు లభించడం విశేషం. ఐఎస్‌వో 9001:2015, 22000:2018 సర్టిఫికెట్లను దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ, ఐఎస్‌వో డైరెక్టర్ శివయ్య హైదరాబాద్‌లో మంగళవారం అందజేశారు. ఈ సర్టిఫికెట్లు ప్రసాదాల తయారీ, ఆహార భద్రత, నిర్వాహణ స్థాయి పాటించడంతో ఈ గుర్తింపు లభించింది.గతనెల 29న ఐఎస్‌వో బృందం దేవస్థానంలోని పలు విబాగాలను పరిశీలిం చారు. ఈ నేపథ్యంలో ఐఎస్‌వో గుర్తింపు లభించడంతో దేవస్థానం అధికా రులు, వైదిక పరిపాలన సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ స్టాండర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) గుర్తింపు ఉంది. అలాగే ఇటీవల దేవస్థానం స్వామి వారి చిత్రాలకు సంబంధించి కాపీరైట్ హక్కులను కూడా సాధించిన విషయం తెలిసిందే.

# కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణలో మంచి ఫలితాలుంటే అభినందిస్తాం సీజేఐ ప్రశంసలు



**హైదరాబాద్, ఆగస్టు13:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై (బుధవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్దరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్య లను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

# ఎంజీయూలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన




**రామగిరి, ఆగస్టు 13 :** నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి ఆదేశాలతో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంజీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, వర్సిటీ హాస్టల్స్ వార్డెన్ డాక్టర్ నీలకంఠం శేఖర్, సైన్స్ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్, వార్డెన్ ఆదిరెడ్డి బాలుర హాస్టల్స్ వద్ద విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. వాటికి దూరంగా ఉంటూ జీవిత లక్ష్యంపై దృష్టి సారించి తల్లిదండ్రుల, వర్సిటీ ఆశయాలను నెరవేర్చాలన్నారు.అదే విధంగా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పానగల్ క్యాంపస్‌లో ఇన్‌చార్జి డాక్టర్ విజయ్‌కుమార్, అధ్యాపకులు అశ్విని, శ్రీనివాస్, జ్యోతిరాణి, రామచంద్రు, కేర్ టేకర్ కామేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. అలాగే నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, సీఓఈ నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా మునుగోడులో నిరసన ర్యాలీ




**మునుగోడు, ఆగస్టు 13 :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం మునుగోడు సెంటర్‌లో రైతులు, కార్మికులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేకి అన్నారు. అమెరికా విధించిన సుంకాలతో అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్న చందంగా రైతుల పరిస్థితి తయారైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్లం శివయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పందుల చిన్న నరసింహ, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు అందుగుల నరేశ్, సిరగోని మారయ్య, సైదులు, గోలి హుస్సేన్, మాలాద్రి, మందుల వెంకన్న, ఈద సైదులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులతో రేసింగ్ వాహనదారుల ఆగ్రహం



**కరీంనగర్:** కరీంనగర్ లో ఆర్టీసీ బస్సులు హల్‌చల్ చేశాయి. జమ్మికుంట నుంచి హుజూరాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై డ్రైవర్లు రేసింగ్ జరిపారు. పోటాపోటీగా బస్సులను నడిపి వాహనదారులను భయభ్రాంతులకు గురి చేశారు. నువ్వా.. నేనా అన్నట్లు రహదారిపై అత్యంత ప్రమాదకరంగా బస్సులను నడుపుతూ డ్రైవర్లు బీభత్సం సృష్టించారుబస్సుల రేసింగ్ చూసి అటుగా వెళ్తున్న వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఆ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలు చూసిన నెటిజన్లు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా బస్సులు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పార్లమెంట్ సమావేశాలు ఎందకు



బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించుకోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు.


పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

# ఓట్ల చోరీపై ఆగని విపక్షాల పోరు



బీహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై కాంగ్రెస్‌తోసహా 'ఇండియా' కూటమి నేతలు నిరంతర పోరాటం సాగిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ర్యాలీగా బయలుదేరిన నేతలను పోలీసులు అడ్డుకుని ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, శివసేన నేత సంజయ్ రౌత్ సహా 29 మంది ఎంపిలను అదుపులోకి తీసుకుని తరువాత విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. ఓట్ల చోరీపై ప్రారంభమైన భారీ ప్రజా ఉద్యమంలో గడచిన 24 గంటల్లోనే 15 లక్షల మంది మద్దతుగా తమ ధ్రువీకరణ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడం, అలాగే 10 లక్షల మిస్ కాల్స్ రావడం ఈ ఉద్యమానికి మద్దతు విశేషంగా పెరుగుతుందనడానికి సంకేతం.మంగళవారం కూడా ఈ పోరు కొనసాగింది. పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడడంతో పార్లమెంట్ వెలుపల కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు 'మింతాదేవి' అనే బీహార్ ఓటరు ఫోటోతో ఉన్న టీషర్టులు ధరించి నిరసన నిర్వహించారు. బీహార్ ఓటరు మింతాదేవి వయసు 124 ఏళ్లుగా ఓటరు ఐడి కార్డులో ముద్రించి ఉండడం ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా తయారీలో అక్రమాలు జరిగాయనడానికి సాక్షంగా విపక్షాలు నినాదాలు చేశారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తి వయసు కంటే మింతాదేవి వయసే ఎక్కువని రాహుల్ వ్యాఖ్యానించారు. కేంద్ర ఎన్నికల సంఘం తన పని తాను సక్రమంగా చేయడం లేదని, దీని తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని, కానీ ఎన్నికల కమిషన్ దీన్ని తుంగలో తొక్కిందని, ఇది రాజ్యాంగానికి విఘాతమని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. బిజెపి, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గత కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్నారు. 'ప్రజాస్వామ్యం వినాశనమైంది' అన్న నినాదంతో ఆయన ఇండియా కూటమి నేతలకు ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఒక వెబ్ పేజీని ప్రారంభించారు. అవకతవకలు గుర్తిస్తే ఈ వెబ్ పేజీకి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ వెలుపల మీడియాతో లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ గత ఏడాది కర్ణాటక, మహారాష్ట్రల్లో బిజెపితో కలిసి ఓట్ల చోరీ చేసిన ఎన్నికల కమిషన్ ఈ ఏడాది చివర్లో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీకి ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో సన్నద్ధమవుతోందని ఆరోపించారు. ఒకటి రెండు సీట్లలో కాకుండా చాలా సీట్లలో ఓట్ల చోరీ జరుగుతోందని, ఇది ఒక పద్ధతిలో జాతీయ స్థాయిలో జరుగుతోందని విమర్శించారు. ఇదంతా ఎన్నికల కమిషన్‌కు తెలుసనీ, గతంలో దీనికి ఆధారాలు లేవనీ, ఇప్పుడు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ పోరు మరో మలుపు తిరిగింది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నందున లోక్‌సభ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ విపక్షాల నుంచి వస్తోంది. తప్పుల ఓటర్ల జాబితా ఆధారంగా బిజెపి అధికారం లోకి వచ్చిందని, ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షాలు ఆ విధంగానే ఎన్నికయ్యారని, అందువల్ల లోక్‌సభను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం తృణమూల్ కాంగ్రెస్ ఎంపి అభిషేక్ బెనర్జీ డిమాండ్ చేశారు.గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల్లో ఓటర్ల జాబితాలు సరిగ్గానే ఉన్నాయని, బెంగాల్, బీహార్‌లో మాత్రమే తప్పుగా ఉన్నాయని ఇసి చెప్పడం అనుమానాలను తావిస్తోంది. ఎస్ఐఆర్‌ను నిర్వహించాలనుకుంటే ముందుగా లోక్‌సభను రద్దు చేయాలని, ఆ తరువాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు మంగళవారం కూడా విచారణ చేపట్టింది. బీహార్‌లో ఓ నియోజక వర్గంలో 12 మంది చనిపోయారని ఇసి పేర్కొందని, కానీ వారు బతికే ఉన్నారని ఆర్‌జెడి నేత మనోజ్ ఝా తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు మరో సందర్భంలో బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్టు ప్రకటించినట్టు బయటపడింది.అయితే ఎన్నికల కమిషన్ మాత్రం ఇది కేవలం ముసాయిదా జాబితా కావడం వల్ల ఈ తప్పిదాలను సరిదిద్దవచ్చని చెప్పింది. ఈ సందర్భంగా వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం సూచించడం గమనార్హం. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు, గతంలో నమోదైన మరణాల సంఖ్య, ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య తదితర వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతోపాటు స్వయంగా ఓటరు ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మొదట సూచించిన సంగతి తెలిసిందే. కానీ అప్పటికే సవరణ ప్రక్రియ పూర్తిచేసి ఆగస్టు 1న ముసాయిదా జాబితాను ఎన్నికల కమిషన్ ప్రచురించింది. సవరణ ప్రక్రియకు ముందు బీహార్‌లో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లు ఉండగా, ముసాయిదా జాబితాలో 7.24 కోట్లకు సంఖ్య తగ్గింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30 న తుది జాబితా విడుదల కానుంది.

# జనచైతన్యంతోనే జవాబుదారీ పాలన




భారత రాజ్యాంగ ప్రవేశిక (పీఠిక)లో, ప్రాథమిక హక్కులలో, ఆదేశిక సూత్రాలలో విద్య, –వైద్యం,– ఆరోగ్యానికి సంబంధించిన రాజ్యంగ రక్షణలు ఉన్నాయి. 1993 సంలో ఉన్ని క్రిష్ణన్ V/S స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీం కోర్టు 14 సంవత్సరాల బాలబాలికలు విద్య పొందటం అనేది భారత రాజ్యాంగంలోని జీవించే హక్కు (21వ, అధికరణం)లో ఇమిడి ఉన్న ప్రాథమిక హక్కుగా పేర్కొన్నది. 86వ రాజ్యాంగ సవరణ చట్టం (2002) ద్వారా విద్యా హక్కును 21 'ఎ' అధికరణంగా ప్రాథమిక హక్కుల జాబితాలో పొందుపరిచారు. ఆదేశిక సూత్రాలలోని 45వ అధికరణం ప్రకారం ఆరు సంవత్సరాలలోపు బాలలకు ప్రారంభ శిశుసంరక్షణ విద్య కల్పించాలి. 350 'ఎ' అధికరణం కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ప్రాథమిక విద్య కోసం కృషిచేయాలని చెబుతుంది.11వ షెడ్యూల్ వైద్య విద్య, ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యలు, పేదలకు విద్యా సౌకర్యాలు, వృత్తి విద్య శిక్షణల గురించి వివరిస్తుంది. విద్య–, వైద్యం రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలోని అంశాలు. వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేసి అమలు పర్చడానికి వీలుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య–, వైద్య మంత్రిత్వశాఖలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు విద్య–, వైద్య–, ఆరోగ్య సేవలను అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ అంతంత మాత్రంగానే అందుతున్నాయి. సరైన వసతులు లేకపోవడం, కావల్సిన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించకపోవడం, సిబ్బంది కొరత, ఉద్యోగుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి, నిధుల కొరత, తదితర సమస్యలతో ప్రభుత్వ విద్య, –వైద్య రంగాలు/ సంస్థలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయి.ప్రైవేట్, కార్పొరేట్ రంగంలో బహుళ అంతస్తులలో నడుస్తున్న విద్య–, వైద్యం కోటాను కోట్ల రూపాయలను సంపాదించే అత్యంత లాభసాటి వ్యాపారంగా, మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. కార్పొరేట్ కాసుల వైద్యాన్ని భరించలేని గ్రామీణ ప్రజలు ఏ దిక్కు లేనప్పుడు దేవుడే దిక్కు అన్నట్లు దేవుడి మీద భారం వేసి రోజులు లెక్కపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. నిరక్షరాస్యులైన దళితులు, గిరిజనులు, బహుజనులకు విద్య–, వైద్య సదుపాయాలు అందకపోవడం మూలంగా దేవుడు రోగాలు నయం చేస్తాడని చెబుతున్న మత బోధకుల మాటలకు ఆకర్షితులై ఎక్కువ మంది ప్రజలు మూఢ నమ్మకాలను, అంధవిశ్వాసాలను బలంగా/ గుడ్డిగా నమ్ముతున్నారు. గిరిజన తండాలు, కోయ గూడాలు, గ్రామీణ ప్రాంతాల పేదప్రజలు అనివార్యంగా ఈ రకమైన చర్యల వైపు నెట్టివేయబడుతున్నారు. ఈ పాపం పాలకులదే. విద్య–, వైద్యం–, ఆరోగ్యం ప్రాథమిక హక్కులలో ఒకటైన జీవించే హక్కు (21వ అధికరణం)లో అంతర్భాగమైనప్పటికీ ఆచరణలో రక్షణ కరువైన ప్రాథమిక హక్కుగానే మిగిలిపోతుందనేది నగ్నసత్యం. విద్య–, వైద్యం–, ఆరోగ్యం ప్రాథమిక హక్కులలోనే కాదు మానవ హక్కులలోను అంతర్భాగమే. సుప్రీం కోర్టు అనేక సందర్భాలలో విద్య–, వైద్యాన్ని సేవలుగానే నిర్వహించాలి తప్ప వ్యాపార ధోరణితో నిర్వహించి తద్వారా వచ్చిన లాభాలతో మరో చోట సంస్థలను నిర్వహించరాదని స్పష్టం చేసింది.కార్పొరేట్ యాజమాన్యాలు విద్య–, వైద్య రంగాలలో పరిధులు, పరిమితులు దాటి, ఎల్లలులేని వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహిస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ చేష్టలుడిగిన ప్రభుత్వాలు ఉద్దేశపూర్వక ఉపేక్షను ప్రదర్శిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట ఊదరగొడుతున్న ప్రభుత్వాలు సంపన్నుల జేబులు నింపడానికి పోటీపడుతున్నాయి. ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యా హక్కు చట్టం (2009) పూర్తిగా లోపభూయిష్టమైనది. ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీన పర్చే విధంగా ఈ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం ప్రకారం మన దేశంలో 6– 14 సంవత్సరాల వరకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యను అందించాలి. దీని ప్రకారం 1 నుండి 8వ తరగతి వరకు మాత్రమే వర్తిస్తుంది. సెకండరీ, మాధ్యమిక, ఉన్నత విద్యను ఈ చట్టం పూర్తిగా వదిలేసింది.అంతే గాక 1వ తరగతి కన్నా ముందున్న పూర్వ ప్రాథమిక విద్యను కూడా ఈ చట్టంలో పేర్కొన లేదు. ఈ చట్టంలో పేర్కొన్నట్లు 1– 5 తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులు సరైంది కాదు. 1: 30 ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య సరైంది కాదు. 1– 5 తరగతులలో 5 తరగతుల వరకు 18 సబ్జెక్టులు, 40 పీరియడ్లు ప్రతి రోజు నిర్వహించాలి. అంతేగాక పూర్వ ప్రాథమిక విద్య (ఎల్‌కెజి, యుకెజి) నేర్పించాలి. వ్యాయామం, ఆటలు నేర్పించాలి. ఇదంత ఒక్కరో, ఇద్దరో ఉపాధ్యాయులతోని సాధ్యమయ్యే పనికాదు. కనీసం 7 గురు ఉపాధ్యాయులు ఉంటే కానీ సాధ్యం కాదు. ఈ చట్టం ప్రకారం ప్రతి యేటా 25% మంది ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే పేద విద్యార్థులను ప్రైవేటు విద్యా సంస్థలల్లో చేర్పించాల్సి ఉంది. ఇది కనుక అమలైతే నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య సున్నకు చేరుతుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడానికి పాలక వర్గాలకు మార్గం సులువవుతుంది.ఇదో రకంగా పేద ప్రజలకు విద్యను దూరం చేసే కుట్రలో భాగమే. ఈ చట్ట నిబంధనలతో విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటు రంగాలకు అప్పజెప్పి ప్రభుత్వాలు చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల కాలంలో అధిక ధనార్జన కలిగిన కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల అధిపతులు, ప్రజాప్రతినిధుల రూపంలో చట్టసభలలోకి ప్రవేశించడం, మంత్రి పదవులు చేపట్టడం సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఈ రకమైన పరిణామం రాజ్యంగ స్ఫూర్తిని సమూలంగా దెబ్బతీస్తుంది. ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువలపట్ల ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది.విద్య, వైద్యం, ఆరోగ్యం ప్రజల ప్రాథమిక హక్కుగా శాసనాలు రూపొందించడంలో, వాటిని అమలు పరచడంలో పార్లమెంటు ఆయా రాష్ట్రాల శాసన సభలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం, న్యాయ వ్యవస్థలు నిర్లిప్త వైఖరి అవలంబిస్తూ రాజ్యాంగాన్ని, శాసనాలను రాతలకే పరిమితం చేస్తున్నాయి. శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల ఈ రకమైన వైఖరి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. ప్రాథమిక హక్కుగా పేర్కొంటున్న విద్య, వైద్యం, ఆరోగ్యం అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు చేరేలా ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజాపోరాటాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామికవాదులు, కవులు, కళాకారులు, మేధావులు, పౌర సమాజంపై ఉంది. జనచైతన్యంతోనే జవాబుదారీ పాలన ఏర్పడుతుంది. జవాబుదారీ పాలనలోనే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన, సమానమైన విద్య, వైద్యం, ఆరోగ్యం అందుతుంది.

# 34 ఏళ్ల తర్వాత.. పాకిస్థాన్‌పై వన్డే సిరీస్ నెగ్గిన వెస్టిండీస్

ట్రినిడాడ్: పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీఃస ను వెస్టిండీస్ సొంతం చేసుకున్నది. మూడో వన్డేలో 202 రన్స్ భారీ తేడాతో విజయం నమోదు చేసింది. విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ ఆరు వికెట్లు తీసుకోగా, కెప్టెన్ శాయ్ హెూప్ అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో విండీస్ కైవసం చేసుకున్నది. 1991 తర్వాత అంటే.. 34 ఏళ్ల తర్వాత పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను విండీస్ గెలుచుకున్నది.మూడో వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 294 రన్స్ చేసింది. విండీస్ జట్టులో కెప్టెన్ హెూప్ 120 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, అయిదు సిక్సర్లు ఉన్నాయి. విండీస్ బ్యాటర్లలో రోస్టన్ ఛేజ్ 36, జస్టిన్ గ్రీవ్స్ 43 రన్స్ చేశారు. పాక్ బౌలర్లలో నసీమ్ షా, అబ్రార్ అహ్మద్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. 295 టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ షాకిచ్చాడు. నిప్పులు విండీస్ జట్టులో కెప్టెన్ హెూప్‌చెరిగే వేగంతో అతను బంతులు విసిరాడు. దీంతో పాక్ బ్యాటర్లు తడబడ్డారు. కేవలం 92 విండీస్




పరుగులకే ఆ జట్టు ఆలౌటైంది. విండీస్ 42 ఓవర్లలో 184 రన్స్ చేసి ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ సమయంలో హెూప్, గ్రీవ్స్ భారీ షాట్లతో అలరించారు. ఆ ఇద్దరూ చివరి 8 ఓవర్లలో 110 రన్స్ చేశారు.వన్డేల్లో హెూప్ 18వ సెంచరీ నమోదు చేవాడు. అత్యధిక వన్డే సెంచరీలు చేసిన మూడవ విండీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్లలో క్రిస్ గేల్ 25, బ్రియాన్ లారా 19 ఉన్నారు.

# మధ్యతరగతికి భారీ ఊరట ఎనిమిదేళ్ల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం

సామాన్యులకు ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఊరట లభించింది. దేశంలో రిటైల్ (చిల్లర) ద్రవ్యోల్బణం గత ఎనిమిదేళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠస్థాయికి పడిపోయింది. ఈ ఏడాది జూలై నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం కేవలం 1.55 శాతంగా నమోదైనట్లు ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక గణాంకాలు స్పష్టంచేశాయి. 2017 జూలై తర్వాత రిటైల్ ద్రవ్యోల్బణం ఇంత తక్కువగా నమోదు కావడం ఇదే తొలిసారి.జూన్ నెలలో 2.10 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం ఒక్క నెలలోనే 55 బేసిస్ పాయింట్లు తగ్గి 1.55 శాతానికి పడిపోయింది. ఆహార పదార్థాల ధరలు గణనీయంగా తగ్గడమే రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుదలకు ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆహార ద్రవ్యోల్బణం ఏకంగా మైనస్ 1.76 శాతానికి పడిపోయింది. 2019 జనవరి తర్వాత ఆహార ధరలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే మొదటిసారి. ముఖ్యంగా పప్పుధాన్యాలు, కూరగాయలు, తృణధాన్యాలు, గుడ్లు, చక్కెర లాంటి నిత్యావసరాల ధరలు దిగిరావడం సామాన్యుడికి పెద్ద ఉపశమనం కలిగించింది. రవాణా, కమ్యూనికేషన్, విద్యా రంగాల్లోనూ ధరలు తగ్గుముఖం పట్టాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ



ద్రవ్యోల్బణం తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం జూన్‌లో 1.72 శాతం ఉండగా జూలైలో 1.18 శాతానికి తగ్గింది. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో 2.56 శాతం నుంచి 2.05 శాతానికి దిగివచ్చింది. రెండు ప్రాంతాల్లోనూ ఆహార పదార్థాల ధరలు రుణాత్మక స్థాయిలోనే నమోదయ్యాయి. అయితే, కొన్ని రంగాల్లో మిశ్రమ ఫలితాలు కనిపించాయి.గృహ నిర్మాణ రంగంలో ద్రవ్యోల్బణం 3.17 శాతం వద్ద స్థిరంగా ఉండగా, ఆరోగ్య రంగంలో స్వల్పంగా 4.57 శాతానికి పెరిగింది. ఇంధనం, విద్యుత్ రంగాల్లో కూడా స్వల్ప పెరుగుదల నమోదైంది. దీనిపై ఎల్ టీ గ్రూప్ చీఫ్ ఎకనామిస్ట్ సచ్చిదానంద్ శుక్లా మాట్లాడుతూ.. ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా తొమ్మిదోసారి అన్నారు. బహుశా ఇదే కనిష్ఠ స్థాయి కావచ్చని అభిప్రాయపడ్డారు. 2026 మార్చి నాటికి ద్రవ్యోల్బణం ఇప్పుడున్న దానికి మూడు రెట్లు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు.

# బెట్టింగ్ యాప్ కేసు ఈడీ విచారణకు హాజరైన సురేశ్ రైనా

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన కేసులో ఇండియన్ మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఈడీ విచారణకు హాజరయ్యారు. ఉదయం ఢిల్లీ లోని ఈడీ కార్యాలయానికి వెళ్లిన సురేశ్ రైనా.. అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాజీ క్రికెటర్‌ను విచారిస్తున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర దర్యాప్తు సంస్థ అతని వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నది. అనే యాప్‌కు సంబంధించిన అక్రమ బెట్టింగ్ కేసులో బుధవారం విచారణకు హాజరు కావాలంటూ సురేశ్ రైనాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమజారీ చేసిన విషయం తెలిసిందే. అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈడీ ఆదేశాల మేరకు సురేశ్ రైనా ఇవాళ విచారణకు హాజరయ్యారు. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ చాలా మంది వ్యక్తులతో పాటు పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడంతో పాటు భారీ మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలు



న్నాయి. సురేశ్ రైనా టీమిండియా మాజీ ప్లేయర్. ఇప్పటి వరకు టీమిండియా తరఫున 322 అంతర్జాతీయ మ్యాచులు ఆడి దాదాపు 8వేల పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన తొలి భారతీయ క్రికెటర్ రైనా. ఐపీఎల్‌లోనూ సీఎస్‌కే తరఫున ఆడాడు. ఐపీఎల్ రైనా కెరీర్ అద్భుతంగా ఉంది. 205 మ్యాచ్‌ల్లో 5,528 పరుగులు చేశాడు. నాలుగు సార్లు సీఎస్‌కేను చాంపియన్‌గా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించాడు.

# క్రమంగా దిగొస్తున్న బంగారం ధరలు కారణం అదే.


న్యూఢిల్లీ, ఆగస్టు 12 : బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు కుప్పకూలుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పదిగ్రాముల బంగారం ధర రూ.1,000 తగ్గింది. ఢిల్లీ బులియన్ మార్కెట్ ముగిసేసమయానికి పుత్తడి ధర రూ.1,0 1,520కి పరిమితమైంది. అంతకు ముందు ఇది రూ.1,02,520గా ఉన్నది. పసిడి దిగుమతులపై ఎలాంటి టారిఫ్‌లు విధించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడంతో వీటి ధరలు భారీగా తగ్గాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. దీనికి వెండి ధరలు భారీగా పడిపోయాయి. రూ.2 వేలు తగ్గిన కిలో వెండి రూ.1.12 లక్షలకు పరిమితమైంది.గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పసిడి దిగుమతులపై ఎలాంటితగ్గిన పెట్టుబడులు పెట్టుబడులను ఆకట్టుకోవడంలో గోల్డ్ ఈటీఎఫ్‌లు విఫలమవుతున్నాయి. వరుసగా మూడో



నెల జూలైలోనూ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు రూ.1,256 కోట్లకు పరిమితమయ్యాయి. జూన్‌లో వచ్చిన రూ.2,081 పసిడి దిగుమతులపై ఎలాంటిద కోట్లతో పోలిస్తే 40 శాతం తగ్గాయని ఆంఫీ తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. అధిక ధరలతోపాటు ప్రతీకార సుంకాల విధిం పు కొనసాగుతుండటంతో పెట్టుబడిదారుల్లో ఆందోళన నెలకొన్నదని, దీంతో వరుస నెలల్లో పెట్టుబడులు భారీగా తగ్గుతున్నాయని వెల్లడించింది.

# చిన్నస్వామికి నో - వరల్డ్ కప్ మ్యాచ్‌ల తరలింపు తప్పదా

బెంగళూరు: కర్నాటక క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ)కు ఆ రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. మహిళల వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వాల్సి ఉన్న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి కర్నాటక ప్రభుత్వం అనుమతి నిరాకరించినట్లు సమాచారం. ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ గెలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జూన్ 4న చేపట్టిన విజయయాత్రలో భాగంగా చిన్నస్వామిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది చనిపోగా సుమారు 50 మంది గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చిన్నస్వామిలో భద్రతా కారణాల దృష్ట్యా ప్రభుత్వం అనుమతి నిరాకరించినట్టు తెలుస్తున్నదితొక్కిసలాట ఘటన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ కన్హువ కమిషన్ కూడా చిన్నస్వామి డిజైన్, నిర్మాణంలో లోపాలున్నాయని తేల్చింది. ఇదే కారణంతో కర్నాటకలో జరిగే మహారాజ ట్రోఫీ (టీ20 లీగ్)ను సైతం చిన్నస్వామి నుంచి మైసూరుకు



తరలించారు. మహిళల వన్డే ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్‌తో పాటు ఇక్కడ గ్రూప్ దశలో మరో రెండు, సెమీస్ మ్యాచ్‌కు ఈ స్టేడియం ఆతిథ్యమివ్వాల్సి ఉంది. ప్రేక్షకుల్లేకుండా మ్యాచ్‌లను నిర్వహిస్తామని కేఎస్‌సీఏ ప్రతిపాదించినా ప్రభుత్వం ఒప్పుకోలేదని తెలిసింది.

# అత్యంత విలువైన కుటుంబ వ్యాపారాల్లో అంబానీలదే హవా

ముంబై: ఈ ఏడాదికి గాను దేశంలోని తొలి తరం పారిశ్రామికవేత్తలు, వారసులకు చెందిన అత్యంత విలువైన కుటుంబ వ్యాపారాల జాబితావిడుదలైంది. బార్క్లేస్ ప్రైవేట్ క్లయింట్స్, హురున్ ఇండియా సంయుక్తంగా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం.. వారసుల నిర్వహణలోని విలువైన వ్యాపారాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ కుటుంబానిదే అగ్రస్థానం. అంబానీ కుటుంబ వ్యాపార విలు వ రూ.28.23 లక్షల కోట్లు. తొలి తరం కుటుంబ వ్యాపారాల్లో నం.1గా ఉన్న అదానీ గ్రూప్ విలువ రూ.14.01 లక్షల కోట్లతో పోలిస్తే రెండింతలు ఇది. అంతేకాదు, దేశ జీడీపీలో దాదాపు 12 శాతానికి సమానం. ఈ లిస్ట్‌లో అంబానీకి అగ్ర స్థానం లభించడం ఇది రెండోసారి. గత ఏడాదితో పోలిస్తే, ఈ కుటుంబ వ్యాపార విలువ 10 శాతం పెరిగిందని బార్క్లేస్-హురున్ రిపోర్టు వెల్లడించింది. ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన కుమార మంగళం బిర్లా కుటుంబం రూ.6.47 లక్షల కోట్ల విలువతో రెండో స్థానంలో ఉండగా.. జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌కు చెందిన జిందాల్ ఫ్యామిలీ రూ.5.71 లక్షల కోట్ల నెట్‌వర్త్‌తో మూడో స్థానంలో ఉంది. ఈ టాప్-3 కుటుంబ వ్యాపారాల మొత్తం విలువ రూ.40.4 లక్షల కోట్లు. ఫిలిప్పీన్స్ జీడీపీకి సమానమిది. నివేదికలోని మరిన్ని విషయాలు..తొలి తరం కుటుంబ వ్యాపారాల్లో అదానీ గ్రూప్‌నకు చెందిన గౌతమ్ అదానీ ఫ్యామిలీ వరుసగా రెండోసారి నం.1గా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన పూనావాలా కుటుంబం రూ.2.3 లక్షల కోట్ల నెట్‌వర్త్‌తో రెండో స్థానంలో ఉంది.తెలుగు వారి విషయానికొస్తే..



తొలితరం, మలి తరం నిర్వహణలోని 14 కుటుంబాల వ్యాపారాలకు ఈ జాబితాలో చోటు దక్కింది. మలి తరం విభాగంలో 9, తొలి తరం నిర్వహణలో 5 కుటుంబ వ్యాపారాలున్నాయి. మలి తరం సారథ్య వ్యాపారాల్లో డాక్టర్ రెడ్డీసకు చెందిన ఫ్యామిలీ, తొలి తరం నాయకుల్లో దివీస్ లేబొరేటరీసకు చెందిన మురళి దివి కుటుంబం అగ్రస్థానాల్లో ఉన్నాయి లిస్ట్‌లోని అత్యంత విలువైన 300 కుటుంబాల సంపద 1.6 లక్షల కోట్ల డాలర్ల (రూ.134 లక్షల కోట్లు) పైమాటే. దేశ జీడీపీలో ఇది 40 శాతానికి సమానం. టర్కీ, ఫిన్లాండ్ దేశాల మొత్తం జీడీపీ కంటే కూడా అధికం. గడిచిన ఏడాది కాలంలో ఈ 300 కుటుంబ వ్యాపారాలు రోజుకు రూ.7,100 కోట్ల సంపదను సృష్టించాయి. ఈ 300 వ్యాపారాలు దేశంలో 20 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాయి. అంటే, బ్రహెయిన్ మొత్తం జనాభా కంటే అధికం. కాగా, ఈ కంపెనీలు మొత్తం రూ.1.8 లక్షల కోట్ల పన్నులు చెల్లించాయి. గతసారి వసూలైన మొత్తం కార్పొరేట్ పన్నుల్లో 15 శాతానికి సమానమిది. ఈ లిస్ట్‌లోని 74 శాతం కంపెనీలు స్టాక్ మార్కెట్లో నమోదైనవే. రూ.85,800 కోట్ల విలువతో హల్దీరామ్ దేశంలో అత్యంత విలువైన అన్ లిస్టెడ్ కంపెనీగా ఉంది. ఈసారి జాబితాలోని 22 కంపెనీలకు మహిళలు సారథులుగా ఉన్నారు. జాబితాలోని కుటుంబ వ్యాపారాల మొత్తం సంపదలో టాప్-10 కంపెనీల వాటాయే దాదాపు 50 శాతం.రూ.1.58 లక్షల కోట్ల నెట్‌వర్త్‌తో వాడియా కుటుంబం జాబితాలో అత్యంత సుధీర్ఘ వ్యాపార చరిత్ర కలిగి ఉంది.మలి తరం నాయకుల తెలుగు కుటుంబ వ్యాపారాలు

# వీక్షణల్లోనూ రికార్డే

భారత్, ఇంగ్లండ్ 5వ టెస్టు ఐదో రోజు రికార్డు వ్యూస్‌టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధికం ముంబై సెషన్ సెషన్‌కూ ఆధిక్యం చేతులు మారుతూ విజయం ఇరుజట్లతో దోబూచులా డుతూ భారత జట్టుకు చరిత్రాత్మక విజయాన్ని అందించిన ఓవల్ టెస్టు వీక్షణల్లోనూ సరికొత్త రికార్డు సృష్టించింది. అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా ఓవల్ వేదికగా భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన ఐదో టెస్టు ఐదో రోజు ఏకంగా 13 మిలియన్ల వ్యూస్ నమోదైనట్టు జియో హాట్‌స్టార్ తెలిపింది. 150 ఏండ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక మ్యాచ్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో ఇంతమంది వీక్షించడం ఇదే ప్రథమం. ఇక మొత్తంగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను వీక్షించినవారి సంఖ్య 170 మిలి యన్లుగా నమోదైందని తెలిపిన




వీక్షణల్లోనూ సరికొత్తజియో హాట్‌స్టార్.. సిరీస్ వాచ్ టైం 65 బిలియన్ నిమిషాలు అని వెల్లడించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ వ్యూస్ పరంగా ఇది కూడా రికార్డే. భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమమైన విషయం తెలిసిందే

# సూచీలను పడేసిన బ్లూచిప్ షేర్లు

ముంబై, ఆగస్టు 12: దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో వరుస లాభాలకు బ్రేక్‌పడినట్టు అయింది. ఇంట్రాడేలో 80 వేల పాయింట్ల దిగువకు పోయిన సెన్సెక్స్. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 368.49 పాయింట్లు కోల్పోయి 80,235.59 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 97.65 పాయింట్లు కోల్పోయి 24,487.40



# ఇంట్రెస్టింగ్ కాంబో సెట్ చేసిన శేఖర్ కమ్ముల హిట్ పక్కా అంటున్న ఫ్యాన్స్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీవల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి.



ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది.ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం. సాయిపల్లవి ఇటీవలే నాగచైతన్యతో నటించిన 'తండేల్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో రూపొందుతున్న భారీ మైథాలజికల్ మూవీ 'రామాయణ' లో సీత పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా నటించగా, 2026 లేదా 2027 దీపావళికి రిలీజ్ చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే నాని %-% శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# మరీ ఇలా ఉన్నారేంట్రా బాబు


సెలబ్రెటీల లైఫ్ లో సోషల్ మీడియా పెద్ద పాత్ర పోషిస్తుంది. సినిమా సెలబ్రెటీలకు సోషల్ మీడియాలో ఎంత క్రేజ్ ఉంటుందో.. దాని వల్ల నష్టం కూడా అంతే ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా చాలా మంది సెలబ్రెటీలు, ముఖ్యంగా హీరోయిన్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతే కాదు హీరోయిన్స్ చాలా మంది లేనిపోని వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటారు. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్స్ ఓ రేంజ్ లో ట్రోల్స్ చేస్తూ ఉంటారు. వివాదాస్పద కామెంట్స్ చేసో లేక, వింత డ్రస్సుల వల్లో ఎదో ఒకరకంగా ట్రోల్స్ కు గురవుతూ ఉంటారు. కానీ కొంతమంది మాత్రం హీరోయిన్స్ అకారణంగా ట్రోల్స్ బారిన పడుతున్నారు. కొందరు కావాలనే హీరోయిన్స్ ను టార్గెట్ చేస్తుంటారు. అలాగే కొందరు తన పై కావాలనే ట్రోల్స్ చేస్తున్నారు. మరికొంతమంది పనిగట్టుకొని డబ్బులిచ్చి మరీ తన పై ట్రోల్స్ చేస్తున్నారని అంటూ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన రష్మిక తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ అవడంతో ఈ భామ క్రేజ్ మరింత పెరిగిపోయింది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల వరకు అందరి సరసన నటించింది. ఇటీవలే పుష్ప, పుష్ప 2 సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా రష్మిక తనపై జరుగుతున్న ట్రోలింగ్‌ల గురించి ఆవేదనను వ్యక్తం చేసింది. నేను అన్ని ఎమోషన్స్ ఉన్న అమ్మయిని.. కానీ అవన్నీ నేను బయట పెట్టడానికి ఇష్టపడను.అలా చేస్తే నేను కెమెరా కోసం చేశాను అని అంటున్నారు. నాపై ట్రోల్ చేయడానికి కొందరు డబ్బు కూడా ఇస్తున్నారు.. నా ఎదుగుదలను కావాలనే అడ్డుకుంటున్నారు. బయట జనాలు క్రూరంగా ఎందుకు మారుతున్నారో అర్థం కావడం లేదు. ఇవన్నీ నన్ను బాధపెడుతున్నాయి. నాపై ప్రేమ చూపించకపోయిన పర్వాలేదు.. కానీ



ప్రశాంతంగా ఉండండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు రష్మిక మందన్న.

# ఆయనను పారితోషికంతో కొనలేం

సినీ పరిశ్రమలో ఆర్.నారాయణ మూర్తిది సుదీర్ఘ ప్రయాణం. కథాలోచన నుంచి సినిమాని ప్రేక్షకుడి వద్దకు తీసుకెళ్లే వరకూ ఆయన ఒక్కరే శ్రమిస్తారు. తాను తీసే ప్రతి సినిమాలోనూ ఏదో ఒక ప్రయోజనం ఉండాలనుకుంటారు. ఓ సినిమాలోని పాత్రకు నారాయణమూర్తిని అనుకున్నా. కానీ, పారితోషికంతో ఆయనను కొనలేం అని ఎవరో చెప్పారు' అని అన్నారు దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. నారాయణ మూర్తి కొత్త చిత్రం 'యూనివర్సిటీ పేపర్ లీక్' చిత్రాన్ని ప్రసాద్ ల్యాబ్స్‌లో త్రివిక్రమ్ చూశారు. ఆనంతరం మాట్లాడుతూ 'ఈ చిత్రంలోని అంశాలు వెంటనే ఉత్తేజపరచవు. అయినప్పటికీ పట్టువిడవకుండా నడిపించారు. నిజాయతీతో పనిచేశారు. అది ఆయన సొంతం. దాని కోసమే నేను వచ్చాను. రాజీపడకుండా బతకడం అందరికీ సాధ్యం కాదు. నేను చాలా సార్లు రాజీపడ్డా' అని అన్నారు. ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ 'నాకు, త్రివిక్రమ్‌కు మధ్య ఎలాంటి ఆబ్లిగేషన్స్ లేవు. నా పట్ల, నా సినిమా




పట్ల ఆయనకు అభిమానం ఉంది. 'యూనివర్సిటీ పేపర్ లీక్' చూసి దాన్ని ప్రేక్షకులకు చేరువయ్యేలా చేయాలని కోరా. నా విజ్ఞప్తిని మన్నించి, సినిమాను చూసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా' అని అన్నారు.

# మహేష్ బాబు ఫ్రెండ్ రోల్ మిస్ చేసుకున్న మెగా హీరో ఎవరో తెలుసా

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన బ్లాక్ బస్టర్ సినిమాల్లో 'మహర్షి' ఒకటి. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. ఇదే మూవీలో మహేశ్ స్నేహితుడు రవిగా ఓ కీలకమైన పాత్రలో నటించాడు అల్లరి నరేష్. అప్పటివరకు కామెడీ సినిమాలకే పరిమితమైన అల్లరి నరేష్ ఈ సినిమాలో సరికొత్తగా కనిపించాడు. స్నేహం అలాగే తనను నమ్ముకున్న వాళ్ల కోసం తన కెరీర్‌ని కూడా త్యాగం చేసే పాత్రలో అద్భుతంగా నటించాడు నరేష్. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్ లో కంటతడి పెట్టించాడు. అలా మహర్షి విజయంలో అల్లరోడి పాత్ర కూడా హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమా తర్వాత కామెడీ రోల్స్‌కు చిన్న గ్యాప్ ఇచ్చాడు నరేశ్.నాంది, మారేడుమిల్లి ప్రజానీకం, ఉగ్రం లాంటి సీరియస్ రోల్స్‌తో ముందుకు సాగుతున్నాడు. అలా అల్లరోడికెరీర్‌ని మహర్షి సినిమా మలుపు తిప్పిందని భావించవచ్చు. అయితే నిజానికి మహర్షి సినిమాలో అల్లరోడు పోషించిన పాత్ర ముందుగా ఓ మెగా హీరో వద్దకు వెళ్లిందట. అయితే అతను రిజెక్ట్ చేయడంతో అల్లరి నరేశ్ దగ్గరకు వచ్చిందట. ఇంతకీ రవి పాత్రను రిజెక్ట్ చేసిన ఆ మెగా హీరో మరెవరో కాదు సాయి ధరమ్ తేజ్.ఇవి కూడా చదవండిసతమతమవుతున్నాడు. అలాంటి టైంలో మహర్షిలో రవి పాత్ర చేస్తే తేజ్‌కు మంచి బూస్టింగ్ వస్తుందని వంశీ పైడిపల్లి అనుకున్నాడట. అనుకున్నట్లు గానే సుప్రీం హీరోను సంప్రదించారట. అయితే కొన్ని కారణాల వల్ల సాయి ధరమ్ తేజ్‌ను ఈ పాత్రను వద్దనుకున్నారట. ఆ తర్వాత లైన్‌లోకి అల్లరి నరేశ్ వచ్చాడు. 2019లో విడుదలైన మహర్షి సినిమాకు జాతీయ అవార్డు కూడా వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అల్లరి నరేష్ ఆల్కహాల్ అనే సినిమాలో నటిస్తున్నాడు. అటు తేజ్ కూడా సంబరాల ఏటి గట్టు అనే సినిమాలో నటిస్తున్నాడు.



# 'కూలీ' చిత్రానికి పిల్లలకి అనుమతి లేదు ఆధార్ కార్డు తప్పనిసరి

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శృతిహాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కాగా హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఈ సినిమా ఎలా ఉంటుందా అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో తెలుగులో ఉన్న పలు థియేటర్ల యాజమాన్యం థియేటర్‌కి వచ్చే ప్రేక్షకులకి పలు సూచనలు జారీ చేసింది. ఈ సినిమాకు 18 ఏండ్ల లోపు వయసు ఉన్న వారికి అనుమతిలేదని ప్రకటించింది. అలాగే




వయస్సును నిరుపించే ఏదైన గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు) తప్పనిసరి అని తెలిపింది.

# బెట్టింగ్ యాప్ కేసు ఈడీ విచారణకు హాజరైన మంచు లక్ష్మి

బెట్టింగ్ యాప్ కేసు విచారణలో భాగంగా నటి మంచు లక్ష్మి బుధవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం నిషేధం విధించిన బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు రావాలని ఇటీవల ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ టాలీవుడ్‌లో పలువురు నటులకు సమాన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ తదితరులు విచారణకు హాజరయ్యారు. తాజాగా మంచు లక్ష్మి కూడా నేడు బాషీర్‌భాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయానికి వెళ్లింది. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై ఈడీ లక్ష్మిని విచారించబోతున్నట్లు సమాచారం.



# రామ్ గోపాల్ వర్మ అరెస్ట్ వెంటనే విడుదల



ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మని ఏపీ పోలీసులు సాయంత్రం అరెస్ట్ చేసినట్లు తెలుస్తుంది. సోషల్ మీడియాలో పెట్టిన అనుచిత పోస్టుల కారణంగా రామ్ గోపాల్ వర్మని ఒంగోలు పోలీసులకు విచారణకు పిలిచారు. ఈ విచారణలో ఏపీ ఫైబర్ నెట్ నుంచి ఆర్‌జీవీకి రెండు కోట్లు చెల్లింపులు చేయడంపై పోలీసులు విచారించారు. అయితే ఈ విచారణలో పోలీసులకి వర్మ సహకరించకపోవడంతో అతడి ఫోన్‌ని సీజ్ చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే హైకోర్టు ఆర్జీవీని విడుదల చేయాలని పోలీసులని ఆదేశించగా.. ఇద్దరి పూచికత్తుతో ఆర్జీవీని విడుదల చేశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794